Registered No. 1118

ఆంధ్రపత్రిక

అదివక్రక అణా.

Founder
K NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 1-2-42 ఆదివారము MADRAS, SUNDAY FEBRUARY 1, 1942 ★ No. 299

అంబాయినాలో జపానుసేనలు

గాంధిజీ హరిజన్ వ్యాసములు

"సింగపూరు యుద్ధప్రారంభం : మలయా యుద్ధ సమాప్తి"

జెనరలు పౌనాలు ప్రకటన

మిత్రమండలిసేనలు మలయానుండి సింగపూరు ద్వీపము చేర్చబడుట

జోహోరు సింగపూరు బ్రిడ్జి ధ్వంసము చేయబడినది

సింగపూరు ప్రజలకు మలయా ప్రధానసేనాని ఉద్బోధ

సింగపూరు, జనవరి 31 —

ముందుగనే నిర్ణయించుకొనిన విధమున నిన్నటిదినంరాత్రి దక్షిణ జోహోరు ప్రాంతమునందున్న మిత్రమండలిసేనలు సింగపూరు ద్వీపమునకు చేర్చబడినవి. శత్రువులు ఈ ఏర్పాటులను అడ్డగించుటకై ఎట్టి ప్రయత్నము చేయలేదు మలయా ద్వీపకల్పమును సింగపూరు ద్వీపముతోకలుపు జోహోరువంతెన ధ్వంసము చేయబడినది; అని దూర ప్రాచ్యయుద్ధశాఖ వారొక ప్రకటన గావించుచున్నారు. (రూటరు)

సేనలు సింగపూరుచేరుట

లండను, జనవరి 31 —

మలయా ద్వీపమునందున్న బ్రిటిష్‌సేనలన్నియు సింగపూరుకు చేర్చబడినవని ఇచ్చట అధికారులు తెలుపుచున్నారు.

జెనరలు పౌనాలు సందేశము

సింగపూరు, జనవరి 31 —

మలయాలో బ్రిటిష్‌సేనల ప్రధానాధికారి జెనరలు పౌనాలుగారు సింగపూరు ప్రజలనుద్దేశించి ఈ క్రిందిప్రకటన గావించిరి —

మలయాయుద్ధము సమాప్తియైనది సింగపూరు యుద్ధము ప్రారంభమైనది. మలయా ద్వీపకల్పమున మనసేనలు రెండువేలమైల కాలము శత్రువుతో పోరాటముసలిపినవి శత్రువులకు వైమానికబలము అధికముగనుండెను. సముద్ర ప్రదేశములందు స్వతంత్రముతో విహరించుటకు తగు సౌకర్యములుండెను. శత్రువునకు అధికమగు నష్టము కలుగజేసి దూరప్రాచ్యమున బ్రిటిషువారి సమీకరణమునకు వ్యవధిని సంపాదించుటకై మలయా యుద్ధము సాగింపబడినది. కోటను పోలియున్న సింగపూరు ద్వీపములో నేడు శత్రువులచే మనము ముట్టడింపబడియున్నాము. మనపక్షాయమునకై సైనికబలము, ఆయుధబలము వచ్చునంతవరకు ఈకోటను కాపాడుబాధ్యత మనపై పడినది తప్పక ఇట్టిసహాయము మనకు త్వరలోనే రాగలదు. మన బాధ్యతను నిర్వర్తింప మనము దృఢసంకల్పులమై యున్నాము ఈబాధ్యతను నిర్వర్తించు సందర్భమున ఆద్వీపమునందలి ప్రతిపురుషుని తోడ్పాటుయు సంపూర్ణ సహాయము అవసరము అందరకు చేతినిండుగ పనియున్నది. ఈ కోటలోనికి ప్రవేశించు శత్రువులను తక్షణమే నిర్మూలన మొనర్చవలెను

మనలోనున్న శత్రువర్గమువారిని వెదకి పారదోలవలెను ఇది కబుర్లకు కాలము కాదు పుకారులకు వదంతులకు చెవియొగ్గి బీభత్సమునకు లోనుకాకూడదు దృఢసంకల్పముతోను, ధైర్యసాహసములతోను మనము పోరాటము సాగించిన విజయలక్ష్మి మనలను వరింపగలదు "

జోహోరు వంతెన

సింగపూరు, జనవరి 31 —

సింగపూరు ద్వీపమును మలయాద్వీపకల్పముతో కలుపువంతెనను బ్రిటిష్‌వారు ధ్వంసము చేసిరని నేటిదినం వార్తలు వచ్చినవి ఈ వంతెన 60 అడుగులు వెడల్పు, గర్డరులు పొడుగుకలిగి రాయితోను కాంక్రీటుతోను నిర్మింపబడెను. వంతెనపై ఒక పెద్దరోడు రైలుమార్గము ఉన్నవి వంతెనక్రింది ప్రవహించు జోహోరు జలసంధిలోతు దాదాపు 8 నిలువులు. విమానములు యుద్ధనౌకలసహాయముతో ఈ వంతెన ధ్వంసము చేయబడినది

పాంటెనుకబిల్ జపానువశమగుట

టోకియో, జనవరి 31 —

పశ్చిమ మలయాలో పాంటెనకబిలమును జపానుసేనలు స్వాధీనపరచుకొనినట్లు డోమి ఏజెన్సివారొకవార్త ప్రకటించుచున్నారు ఈ గ్రామము జోహోరు సింగపూరు వంతెనకు పడమటగ 21 మైళ్ల దూరమునన్నది.

వైమానిక దాడులవల్ల నష్టము

సింధపూరు, జనవరి 31.—

శుక్రవారమునాడు సింగపూరుపై జరిగిన శత్రుసైనికవైమానికదాడుల సందర్భమున 90మంది మరణించిరి 246 మందికి గాయములు తగిలినవి. గురువారం దాడులవల్ల 12 మంది మరణించిరి. 116 మందికి గాయములు తగిలినవని అధికార ప్రకటన గావింపబడినది.

అమెరికా పత్రికల విమర్శ

న్యూయార్కు, ఫిబ్రవరి 1 —

అమెరికా ఆదివారం పత్రికలలో సింగపూరు ముట్టడి ప్రారంభాన్ని గురించి పెద్ద పెద్ద శీర్షికలతో ప్రచురించిరి సింగపూరు బలిష్ఠత్రాంతాలు విమానబలదామీదను, సేనాబలాధిక్యం జరగటంమీదను ఆధారపడి ఉంటుందనే అభిప్రాయం బాగా వ్యాపించిఉంది కొంత సహాయమేదో వస్తున్నట్లు చేరినవార్త ప్రోత్సాహకరంగాఉంది

ఫిలిప్పైనురంగము

బాటను ద్వీపకల్పములో యుద్ధము

వాషింగ్టను, జనవరి 31

బాటను ద్వీపకల్పములో అచ్చటచ్చట కనబడిన 24 గంటలలో యుద్ధము జరిగినది శత్రువుల పురోగమనము అడ్డగింపబడినది. కొంత మంది జపానుసైనికులు ఖైదీలుగ పట్టబడిరి శత్రువిమానములు జాడలే కనపడుటలేదు ఇతర రంగములనుండి చెప్పతగిన వార్తలేమియు రాలేదు, అని అమెరికా యుద్ధశాఖవారొక ప్రకటన గావించుచున్నారు.

జపాను సబ్‌మరైను ముంచబడుట

బటేవియా జనవరి 3 -

నెదర్లాండ్సు ప్రాంతమున హోలందు యుద్ధనావ ఒక జపాను సబ్‌మరైనును ధ్వంసమొనర్చినట్లు హోలందు యుద్ధశాఖవారొక ప్రకటన గావించుచున్నారు

జపాను నావలపై బాంబులు

లండను, జనవరి 31 —

డచ్ ప్రజియను ద్వీపముల వద్దనున్న 8 శత్రు నావలను బ్రిటిషు వైమానికులు ఎదించిరి పెద్ద నావపై బాంబులు వేయబడెను కొన్ని మంటలు పైకి లేచినవి బ్రిటిషు విమాన మొకటి నష్టమైనదని బ్రిటిషు వైమానిక శాఖాధికారులు ఒక ప్రకటన గావించుచున్నారు

మౌల్మీను

(*)

బ్రిటిష్ సేనల ఉపసంహారము

మౌల్మీనుపై శత్రుదాడులు

బర్మాలో బ్రిటిష్ విమాన విజయములు

రంగూన్, జనవరి 31 —

నేటి మధ్యాహ్నము బ్రిటిషు సైనికాధికారులు, విమానశాఖాధికారులు, ఈ క్రింది ప్రకటన చేసినట్లు రంగూన్ రేడియో ప్రకటించుచున్నది —

నిన్న శత్రువులు అన్నివైపుల నుండియు మౌల్మీనుమీద తీవ్రముగ దాడులు గావించిరి. మొదటిదాడిని ఉదయము మన సైనికులు తిరుగగొట్టిరి కాని స్థితిగతులు చక్కబడవలసినచో మౌల్మీనును రక్షించుచున్న కొద్దిమంది బ్రిటిషు సైనికులు రెండవపాటు సమయము నతిక్రమించుదాడులు గావింపవలసియుండెను. ఇట్టి తిరుగుదాడులు వారు గావించిరి బాహాబాహీ పోరాటములో శత్రువులకు అపరిమితమగు నష్టము కలిగెను రోజంతయు పోరాటము జరిగెను మన సైనికులు, యుద్ధసామగ్రి మున్నగువానిని తీసికొని పాల్వీన్ నదిమీదుగా వెళ్లిపోయిరి నగరముపై శత్రుపదాతిదళములు దాడి గావించెను ఈ దళములకు విమానములుగూడ సహాయము చేసెను. కాని శత్రువుల విమానదాడులు హెచ్చుగా మార్తాబనుపైకేంద్రీకరింపబడెను

రంగూనుపై 3 విమానదాడి హెచ్చరికలు

రంగూన్, జనవరి 31 —

ఉదయమునుండి రంగూనులో మూడు విమానదాడి హెచ్చరికలు జరిగెను మన ఫైటర్లు చాలఎత్తున ఎగురుచుండుట గానవచ్చెను. మన విమానములను జూచి శత్రువులు భయపడుటచేత మొదటి రెండుదాడులలోను అవి మన విమానము లున్నచోటికే రాలేదు. కొద్దిగా కరపత్రములను పడవేసి వెళ్లిపోయెను. అధికారులు తెలుపు వివరములకై వేచియున్నారు.

ఉదయము 6 గంటలతో సంతమగు 24 గంటలలోను చెప్పదగిన విశేషము లేమియు లేవని సివిల్‌డిఫెన్సుశాఖ ప్రకటన తెలుపుచున్నది. జిల్లాలలో స్థితిగతులు సాధారణముగానే యున్నవి రంగూనులో కొనలసినంత మంది పనివారు దొరుకుచున్నారు అని ప్రకటన తెలుపుచున్నది.

రంగూన్, జనవరి 31 —

నేడు ఉదయము 9-5 గంటలకు రంగూను ప్రాంతములో విమానదాడి హెచ్చరిక జరిగెను. 10-25 గంటలకు మౌల్మీనులో బాంబు పడెను. ఆస్తికిగాని, ప్రజల ప్రాణములకు గాని నష్టము కలిగినట్లు తెలియలేదు 12-45 గంటలకు రంగూను ప్రాంతములో మరల విమానదాడి హెచ్చరిక జరిగెను మార్తాబనులో బాంబుపడెను కాని వివరములు తెలియలేదు ఈ రెండు హెచ్చరికల సమయమున రంగూను ప్రాంతమునుమీదకి శత్రువిమానములు రాలేదు

నేడు మన విమానములు శత్రువుల దేశమును పరికించి వచ్చినవి (ఆ. ప్రె)

జపానువారివిమానసష్టములు

రంగూన్, జనవరి 31 —

గురువారమునాడు 12 శత్రువిమానములు నిశ్చయముగా నాశమయ్యెను. రంగూనుపై పగటిపూట దాడులు ప్రారంభమైన 23 తేదీలగాయితు జపానువారికి 52 విమానములు నష్టమయ్యెను ఇవిగాక బహుశః 11 నాశమైయుండును. అనేకము చాల చెడిపోయెను

నిన్న నష్టమైన ఒక విమానము కలుపుకొని ఈకాలమున మనవి 6 విమానములు నష్టమయ్యెను. ఒక వైమానికుడు సురక్షితముగా నున్నాడు. బర్మాపై జరిగిన విమాన యుద్ధములలో 300 మంది జపాను వైమానికులు, సిరంగులు కాల్చువారు నష్టమైరని అధికారిత్యాగాకపోయినను నమ్మకముగా తెలియుచున్నది.

పాంపాం ఫిరంగులు

అట్లాంటికు సముద్రమునందు పట్లయి స్టీమరులకు కాపలాగానున్న యుద్ధనౌకలో నొక మరఫిరంగి దీనిని పాం పాం గన్ అంటారు అందులో ప్రేల్చు తోటాలు లేపుకి అతికివున్నాయి. ఈ ఫిరంగుకి అనేక నూతులుండును.

సయామ ద్రోహము

రంగూన్ బ్రాడ్‌కాస్టు హెచ్చరిక

రంగూన్, జనవరి 31 —

గత రాత్రి సయాము ప్రజలకు పంపిన ప్రత్యేక సందేశములో రంగూన్ రేడియో వ్యాఖ్యాత ఈ క్రిందివిధముగా చెప్పెను —

జపానువారు మీ దేశము నాక్రమించుకొనుటకు మీరును, మీ ప్రభుత్వమువారును అవకాశమిచ్చిరి. ఇంతియగాదు, బ్రిటను, అమెరికాలపై మీరు యుద్ధము ప్రకటించితి అనగా సమయమువచ్చినప్పుడు, ఉత్తరమునుండి చీనావారును, పశ్చిమము, దక్షిణమునుండి బర్మా, బ్రిటిష్, అమెరికా, భారత సైన్యములును మీ దేశముపై దండయాత్ర చేయును. ఇట్టి దుస్థితిని మీ ప్రభుత్వము మీకు తెచ్చిపెట్టినది"

(ఆ ప్రె)

మెగ్జికోలో జపాను కుట్రలు

మెక్సికో, ఫిబ్రవరి 1 —

పసిఫికుతీరపురేవను గుటలానునందు జపానుకు అనుకూలంగా కుట్రలుచేయుచున్న 9 మంది జపానువారు అరెస్టుచేయబడిరి అందొక పండ్లవైద్యుడు రహస్యంగా రేడియో వార్తలు జపానుకి పంపుచుండెను.

చీనాసేనల విజయము

జపానువారు కాంటన్‌వైపుగా పారిపోవుచున్నారు

5 రోజుల యుద్ధంలో జపానుటటమి

చుంకింగు, జనవరి 31 —

కాంటను తూర్పున 5 రోజులనుండియు జరుగుచున్న యుద్ధములో ఓడిపోవుటచేత జపానుసేనలు కాంటనువైపు త్వరితగతిని పారిపోవుచున్నారు అని నేటిరాత్రి చీనా సైనికశాఖాధికారులు ప్రకటించుచున్నారు ప్రకటనలో క్రిందివిషయములు కలవు —

ఈ యుద్ధము కాంటనుకు 75 మైళ్లు తూర్పున పూచూప్రాంతమున జరిగెను. వైచో వాయవ్యదిక్కునున్న పోక్లోలో జపానువారు వదలిపెట్టి వెళుచున్నారు వెళ్లిపోవుచున్నవారిని చీనాసేనలు వెంటనంటుచున్నారు కంపెన్-కేటాను రైల్వే (హాన్కోకు పశ్చిమము) మీదనున్న షెక్‌లంగ్ వైపుగా చీనాసేనలు జపానువారిని తరుముకొని వెళ్లుచున్నారు.

గురువారమునాడు రోజంతయు వైచోలో పోరాటము జరిగెను ఈ యుద్ధములో జపానువారి పంక్తి కదిలమయ్యెను వెంటనే చీనావారు 10 మైళ్లు ముందుకుపోయి పోక్లో పరిసరములకు చేరిరి. అచ్చట మరల యుద్ధం జరుగగా జపానువారికి అపరిమితనష్టము కలిగెను. నిన్న మధ్యాహ్నము వారు చీనావారి దాడికి తట్టుకొనజాలక పారిపోవలసివచ్చెను.

చుంకింగు రేడియోవార్త

బొంబాయి, జనవరి 31 —

చుంకింగు రేడియో ఈ క్రింది విషయములు తెలుపుచున్నది —

దక్షిణ క్వాంటంగులోని నది తూర్పుతీర రేవను వైచోపై జపానువారు గావించిన దాడి తిరుగగొట్టబడెను. గురువారము ఉదయము ఒక గొప్ప శత్రుసైన్యము వెయిచో ఉత్తర పరిసరములకు చేరెను కాని ఆనాడు మధ్యాహ్నము 2 గంటలకు చీనాసేనలు వారిని వెనుకకు పారదోలిరి. మరియొక శత్రుదళము వెయిచో పశ్చిమమున నొక గ్రామంలోనికి చొచ్చుకొని వచ్చెను ఇచ్చట జరిగిన యుద్ధములో జపాను సైనికులలో నత్యధికభాగము హతులైరి. తక్కినవారు రెండు రోజులయుద్ధమైనతరువాత తరిమివేయబడిరి

ఉత్తర కయాంగ్సీరంగము

ఉత్తర కయాంగ్సీరంగములో (సెంట్రల్ చీనా) ఒక వేయిమంది జపానుసైనికులు గురువారమురాత్రి నాంచన్ సైరుతి గావచ్చిరి ఈ ప్రాంతములో జపానువారు మూడు రోజులనుండియు దాడులు చేయుచుండిరి కాని ప్రతిచోటవారిపురోగమనమునిరోధింపబడెను పశ్చిమహూపేయందలి శత్రుసేనలు వారముగోజులనుండియు చాల చురుకుగా పనిచేయుచున్నవి ఒకరాత్రి చీనావారి యుద్ధ మోటారుదళము హ్వాంగ్ పే రైల్వే స్టేషనులోనికి చొచ్చుకొనిపోయి 200 మంది జపానువారిని చంపివేసెను పరిసర రైల్వే మార్గమును, మోటారుమార్గమునగూడ చీనావారు పాడుచేసిరి. హ్వాంగ్ పాపే హాంకోకు ఉత్తరమున 25 మైళ్లదూరములో నున్నది. రహదారిమీద 6 జపాను ట్రక్కులను చీనా మోటారుదళము నాశముచేసెను.

అంబాను ద్వీపములో శత్రుసేనలు

నగరముపై తీవ్రవిమానదాడి

జావాద్వీపము త్వరలోనే యుద్ధరంగముగ మారవచ్చును.

ఈస్టు ఇండీసులో యుద్ధక్రమము

నూనెబావులు శత్రువశము కాకుండ ధ్వంసము చేయుటకై హోలందువారి ఏర్పాటులు

అంబాను ఆక్రమణప్రయత్నము

బటేవియా, జనవరి 31:—

మొలుకసు ద్వీపములలో నొకటగు అంబాను ద్వీపమును ఆక్రమించుటకై నేడు జపానువారు ప్రయత్నించిరి. ఈ ద్వీపము చిన్నదైనను ఈస్టుఇండీసులో మిగుల ప్రధానమైనది ఈ ప్రాంతములో ఇది రెండవ ప్రధాన నావికా కేంద్రముగ పరిగణింపబడుచున్నది చక్కని విమానాశ్రయము. జనసంఖ్య 270 వేలు.

వైమానిక దాడి

శుక్రవారము ఉదయము 7-45 మొదలు 9-45 వరకు శత్రు విమానములు అంబోన నగరముపై తీవ్రముగ దాడి సలిపినవి. బాంబులు తుపాకి గుండ్లు వెదచల్లబడెను. ఒక చర్చి పాఠశాల ధ్వంసమయ్యెను రేడియోస్టేషనుకు కొంత నష్టము కలిగినది. కాని మనుష్యులెవ్వరు మరణించలేదు.

మధ్యాహ్నము 1 గంటకు జపాను యుద్ధనావలు ఈ ప్రదేశమునకు వచ్చి ఫిరంగులు ప్రేల్చి గొప్ప నష్టము కలుగజేసినవి.

సాయంకాలము మరల తీవ్రరూపముగ దాడి ప్రారంభింపబడెను. యుద్ధనావలనుండియు, విమానములనుండియు అగ్నివర్షము కురిపింపబడెను. ఉదయమువరకు యుద్ధము చెలరేగుచుండెను నగరమునందు దెసు చూచినను మంటలు కనుపడుచుండెను

ఆస్ట్రేలియామంత్రి ప్రకటన

సిడ్నీ, జనవరి 31·—

ఆస్ట్రేలియా యుద్ధమంత్రి ఫోర్డుగారు అంబాను ఆక్రమణ ప్రయత్నము గురించి ఈక్రింది ప్రకటన గావించిరి —

3 త్రాయిబర్లు 6 డిస్ట్రాయర్లు 4 నావలు పెక్కు విమానముల సహాయముతో జపానువారు ఈస్టుఇండీసునందలి అంబాన ద్వీపమును ఆక్రమించుటకై ప్రయత్నించిరి. ప్రథమము తీవ్రవిమానదాడి సలిపినపిమ్మట శత్రుసేనలు ద్వీపమున దించబడెను."

బోర్నియో

బాలికుపాపనులో హోలందు సేనల ప్రతిఘటన

బటేవియా, జనవరి 31 —

బోర్నియోలో బాలికుపాపను ప్రాంతమున హోలందుసేనలు శత్రుసేనలను ప్రతిఘటించుచున్నవి బాలికుపాపను నగరమునందుగూడ తీవ్రముగపోరాటము జరుగుచున్నది ఈ ప్రాంతమున జపానుసేనలను తరుమగొట్టుటకు శక్తిజాలకున్న హోలందు సేనలు పరిసరములందున్న అడవులచేరి గొరిల్లా యుద్ధము జరిపెదరు.

జపాను యుద్ధక్రమము

బోర్నియో ప్రధాన నగరము పాంటియానకు పశ్చిమాలుసువైపులనుండి దాడిసలుపనలెనని జపాను ఉద్దేశమైనట్లు ఊహింపబడుచున్నది కాపాడుటకు కొంత శత్రుసేన యున్నది. ఇచ్చటి శత్రుసన్నాహములపై హోలందు వైమానికులు నిరంతరము విమానదాడులు సలుపుచున్నారు పెనుసుగాట్ వద్దకూడ జపానుసేనలు దించబడినవి. సరాసరినుండికూడ జపానుసేనలు పాంటియానకు వైపునకు నడచుచున్నవి కాని అన్నిప్రాంతములందు హోలందుసేనలు శత్రుసేనలను ప్రతిఘటించుచున్నవి.

జావాకు విపత్తు

బటేవియా, జనవరి 31 —

ఈస్టుఇండీసునందలి యుద్ధపరిస్థితులు గమనించినచో జావాలో యుద్ధము త్వరలో ప్రారంభము కావచ్చునని తోచుచున్నది.

పసిఫికుసముద్రమున జపాను యుద్ధక్రమము స్పష్టముగ గోచరించుచున్నది.

5 ముఖములగ జపానుసేనలు ముందుకు నడచుచున్నవి

(1) మలయాలో బ్రిటిష్‌వారు సింగపూరు చేరుకొని శత్రువుతో పోరాటము సలుపుచున్నారు

(2) పశ్చిమ బోర్నియో పెమాను గట్ వద్ద జపాను సేనలు దించబడినవి అంతేకాక సరావకునుండి జపానుసేనలు బోర్నియోలో దాడిసలుపుచున్నది.

(3) సుకాపరు జలసంధినుండి బోర్నియో తూర్పుప్రాంతమును జపాను ఎదిరించుచున్నది. ఇచ్చట బాలికుపాపనుద్వారా హోలందుసేనలు శత్రుసేనల నడ్డగించుచున్నవి

(4) సెలిబెస్ ద్వీపము ఉత్తరమునున్న మినహాసను జపానువారు స్వాధీనపరచుకొని ఆగ్నేయపుదిక్కున కొండాలిపై దాడిసలుపుచున్నారు.

(5) న్యూగినియా ఆస్ట్రేలియా వైపునను కూడ జపానుసేనలు దాడివెడలి యున్నవి. అంబాను ద్వీపమును ఆక్రమించు ప్రయత్నము ఈ రంగమునందలి యుద్ధములో ప్రధానాంశము

ఈ విధమున ఈ ప్రాంతములో 5 రంగములందు జపానువారుయుద్ధంసాగించుచున్నారు పశ్చిమ బోర్నియోలో వైమానిక కేంద్రములు జపాను స్వాధీనమైనచో జావాకువిమానదాడుల విపత్తు అధికమగును. కాని జావాపై దాడి సలుపుటకు పూర్వము జపానువారు బుడబరు మానిను, అకాసర్ పైమాటు ద్వీపములను ఆక్రమింప ప్రయత్నించవచ్చును.

హోలందు విధ్వంసన విధానము

బటేవియా, జనవరి 31 —

ఉపయోగకరమగు వస్తుసామగ్రి శత్రువశము కాకుండనట్లు ధ్వంసము చేయు విధానమును హోలందువారు ప్రధానముగ గైకొనియున్నారు. అవసరమైనపుడల్లా ఈ విధానము అనుసరింపబడుచున్నది. టారకాను లోను బాలికుపాపను లోను నూనెబావులు ధ్వంసము చేయబడినవి నూనెబావులున్న ప్రతినగరములోను వాటిని ధ్వంసము చేయుటకై చేయవలసిన పనులు ఒద్దిక చేయబడుచున్నవి. ఇందులకై ప్రత్యేకముగ ఒకదళము ఏర్పరుపబడినది నూనెబావులను తగులబెట్టుట అపాయముతోకూడిన కార్యమయినను విధ్వంసకదళమునకు చేరినవారు ఎట్టిఅపాయమునకు సిద్ధికాకుండ ఈకార్యములను నేర్పుతో సాధించుచున్నారు ఏప్రదేశమైనను శత్రువు కళకుగురుని తోచినచో అచ్చటనుండి విలువగల సరకులను ధ్వంసమొనర్చ అన్నియేర్పాటులు గాదింపబడుచున్నవి.

న్యూగినియా

జపాను విమానదాడి

సిడ్నీ, జనవరి 31·—

నేటిదినము మధ్యాహ్నం జపానువైమానికులు బుకాలాసాలమావ న్యూగినీలపైదాడి వెడలి బాంబులను వేసిరి. ఎంతనష్టము కలిగినదో వివరములు తెలియరాదని యుద్ధశాఖ మంత్రి ఫోర్డుగారొకప్రకటన గావించిరి.

రాబోలుపై విమానదాడి

లండన్, జనవరి 31·—

ఆస్ట్రేలియా వైమానికులు రాబోలుపై దాడి వెడలి బాంబులువేసిరి. ఒక శత్రునావపు దెబ్బ తగిలెను. ఆస్ట్రేలియా విమానములకెట్టినష్టము కలుగలేదు

పసిఫికు యుద్ధతంత్రము

బ్రిటను అమెరికాల ఏకాభిప్రాయము

ఆస్ట్రేలియా ప్రధాని ప్రకటన

మెల్బోరను, జనవరి 31 —

పసిఫికు యుద్ధతంత్రము గురించి బ్రిటను అమెరికా ప్రభుత్వములు ఏకాభిప్రాయమునకు వచ్చినట్లు ఆస్ట్రేలియా తాత్కాలికప్రధాని ఫోర్డుగారొక ప్రకటన గావించిరి ఆస్ట్రేలియా మంత్రివర్గ సమావేశము ఫిబ్రవరి 1 వ తేదిన జరుగును. ఈ సమావేశమునకు ప్రధాని కర్టిను గారు హాజరయ్యెదరు ఈ సమావేశము జరిగిన అనంతరము ఇంపీరియలు యుద్ధమంత్రివర్గము పసిఫికు యుద్ధమంత్రివర్గముల నిర్మాణము గురించి అమెరికా కార్యదర్శి కార్డెలుహల్ గారొక ప్రకటన గావించెదరని ఫోర్డుగారు చెప్పిరి.

ఆంధ్రదేశంలో స్వాతంత్ర్య దినోత్సవములు

[జనవరి 26 వ తేదీన ఆంధ్రదేశములో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవములు గురించి ఆయా ప్రాంతములనుండి మా విలేఖరులు పంపిన వార్తలను సంగ్రహముగ ఈ దినమున ప్రకటించుచున్నాము.]

పెద్దాపురములో పోలీసువారి జోక్యము

(మా విలేఖరులవద్దనుండి)

రాజమహేంద్రవరము, జనవరి 29:—

పెద్దాపురంతాలూకా కాంగ్రెసు ప్రముఖులలో నొకరగు శ్రీ సి. అప్పారావుగారి క్రింద ప్రకటనము గానించుచున్నారు:—"అఖిలభారత కాంగ్రెసుకమిటీవారి సర్క్యులరు ననుసరించి జనవరి 26 వ తేది 9 పెద్దాపురం కాంగ్రెసు కమిటీవారు పెద్దాపురములో స్వాతంత్ర్యదినోత్సవమును జరుపుటకు నిశ్చయించుకొనిరి. ఉదయము 8 గంటలకు గాంధిచౌకులో జాతీయపతాకోత్సవము జరిగెను ఈ చౌకులోనే గత 20 సంవత్సరములనుండి సభలు మామూలుగా జరుగుచున్నవి. ఇచ్చటనే యీమధ్య కొన్ని యుద్ధ ప్రచారసభలుకూడ జరిగెను. 26వ తేదిని బహిరంగస్థలములలో ఎక్కడ సభ జరుగకూడదని పెద్దాపురము పోలీసు సబు ఇన్‌స్పెక్టరుగారు సభాసమావేశకర్తలకు నోటీసునిచ్చిరి. రిపిన్యూ డివిజనల్ ఆఫీసరుగారి ఆర్డరుల ననుసరించి తాము నోటీసునిచ్చితి మని పోలీసు సబు ఇనిస్పెక్టరుగారు చెప్పిరి. అంతట సభా సమావేశకర్తలు కాంగ్రెసు ఆఫీసులో సభను జరుపుట మంచిదని తలంచిరి. అధికారుల చర్య సభికు రాదలంచిన పౌరులలో ఆందోళన కలిగించెను.

సభ కాంగ్రెసుఆఫీసులో శ్రీ సి. అప్పారావు చౌదరిగారి అధ్యక్షతక్రింద జరిగెను శ్రీ గరిమెళ్లి సుబ్బారావుగారు, తదితరులు ప్రమాణపత్రమునుగురించి ముచ్చటించిరి సభ్యులెల్లరు ప్రమాణము తీసికొనిరి

చిత్తూరు

జనవరి 29:—మొన్నటిదినము ఈనగరమున స్వతంత్రోత్సవము జయప్రదముగ జరుపబడెను. టి. కె. టి. తాతాచారిగారు పతాకోత్సవం జరిపిరి. ఊరేగింపు జరిగిన పిమ్మట బహిరంగసభలో శ్రీ వీరరాఘవాచార్యులు, అనంతశయనం అయ్యంగారు, డి శ్రీనివాస అయ్యంగారు, పొట్టి ఆళ్వారు శెట్టిగార్లు మున్నగువారు రుపన్యసించిరి.

వెదనందిపాడు

నిన్నరాత్రి శ్రీ మేజెర్ల సత్యనారాయణగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. స్వతంత్రప్రమాణం సభికులు గైకొన్నారు. ఉదయం విద్యార్థులు ఉత్సాహంగా ఊరేగింపు జరిపారు. శ్రీ బిరుదురాజు వెంకటప్పలరాజు, జాతీయ యెర్రజెండాలను, శ్రీ హెచ్. సుబ్బారావుగారు విద్యార్థి తాకాన్ని ఎగురవేశారు.

తెలప్రోలు

నిన్న ఉదయం గ్రామ కాంగ్రెస్ రైతు యువజన విద్యార్థిసంఘాల యాజమాన్యాన స్వాతంత్ర్య దినోత్సవం క్షేత్రపర్వంగా జరుపబడింది. నగర సంకీర్తనానంతరం దేశోద్ధారక పశుశాలయం వద్ద జాతీయ పతాకం శ్రీ కర్రా సత్యనారాయణ, ఎర్రజెండా శ్రీ బొమ్మిరెడ్డి వెంకటేశ్వరరావుగారలచే ఎగురవేయబడెను. సాయంత్రం మేళతాళాలతో ఊరేగింపు అయినాక రామాలయం వద్ద శ్రీ తుమ్మల వెంకట సుబ్బయ్యగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరుపబడెను.

ఆంధ్రదేశములో కాశీబుగ్గ, ఉంగుటూరు, పత్తిపాడు, తూములూరు, మంజువరపుకోట్టు, నర్సిపూడి, మోదుకూరు, గుమ్మిలేరు మండపేట ఏడిద, మురమండ, దుళ్ల, చూప్పెల్ల, మూలస్థానం, జొన్నాడ, ఆలమూరు, చింతలూరు, సందిపూడి, పినపిళ్లపేదపర్ల, కొత్తూరు, కల్వచర్ల పెరికేరు, నవబుచేట ఏలేశ్వరం, లింగంపర్తి, కాట్రావుల్లపల్లి, మార్టేరు, మాధవరం, తుందుర్రు, నీరలపాడు, పచ్చలతాడిపర్రు, కోడూరు, పెనవలూరు, కోడవరం, పెదపులపాక, తాడిగడప, పోరంకి నిడమానూరు, యెనికెవాడు, ,పసాదంపాడు, రామవరప్పాడు, ఈడ్పుగల్లు కణుకూరు, గోపాలపట్టూరు, రాయ్యూరు, బల్లూరుపాలెం, బోట్లగుళ్ళు, గరికపర్రు, పెద్దమీరా, భద్రాజపాలెం, కాగుటిపాడు, బొడ్డపాడు, ప్రొద్దుటూరు, కంకిపాడు, పునాదిపాడు, తేళ్ళపర్రు, గోవాడ, కొదులవాడ, స్వర్ణ, గోల్వాడ, ధర్మవరం, రేగిసుంటలలో అతిశైభవంగా జరుపబడినట్లు మాకు వార్తలువచ్చినవి.

వోరి

అం రా కాం. సంఘ కార్యదర్శి శ్రీ కళా వెంకట్రావుగారు సభినేటిపల్లి మొదలైన గ్రామాలు తిరిగి మోరి గ్రామానికి పదిగంటలకు వచ్చినపుడు సుమారు వెయ్యిమంది గ్రామస్థులు శ్రీ వెంకట్రావుగారికి స్వాగతమిచ్చి ఊరేగింపుతో తీసుకువెళ్లారు. మధ్యాహ్నం రాజోలు తాలూకా కాంగ్రెసు సేవకుల సభ వెంకట్రావుగారి అధ్యక్షతను జరిగింది. 50 మంది సేవకులు హాజరయ్యారు. అధ్యక్షులు కాంగ్రెసువారు ప్రాథమిక చికిత్స విషయములో తర్ఫీదుపొంది పౌరరక్షణ సంఘాలేర్పరచాలని, నిర్మాణ కార్యక్రమం సాగించాలనీ చెప్పారు. మధ్యాహ్నం ఊరేగింపు అనంతరం జరిగిన బహిరంగసభలో జాతీయపతాకాన్ని ఎగురవేసి, స్వాతంత్ర్య ప్రమాణాన్ని చదువగ సభికులంతా తీసుకున్నారు. మోరిలో గ్రామనిర్మాణ కేంద్రం ఏర్పరచేందుకు నిశ్చయించారు. సాయంత్రం వెంకట్రావుగారు రాజోలు, నాగుల్లంక, గన్నవరంగ్రామాల్లో సంచారం చేయటానికి వెళ్లారు.

ఇతరస్థలములు

కోయిలకుంట్లలో గుండ్లూరు సుబ్రహ్మణ్యంగారి అధ్యక్షతను, రాయవరంలో అనపర్తి సుబ్బారాయుడుగారి అధ్యక్షతను, రామపురంలో శ్రీ అగస్త్య సుబ్బరాయుడుగారి యాజమాన్యమునను, పాలమంగళంలో శ్రీ పంతులు వెంకటసుబ్బయ్యగారి అధ్యక్షతను, నడపపల్లిలో బుద్ధవరపు చినకామరాజుగారి యాజమాన్యమునను, తాడంకిలో గురజాడ లక్ష్మీనరసింహారావుగారి యాజమాన్యమునను, కాట్రేనికోనలో శ్రీ ఆణివెళ్ళ సూర్యనారాయణమూర్తిగారి అధ్యక్షతను, పెండ్యాలలో జనాబుమహ్మదు మీరాసాహేబుగారి అధ్యక్షతను, దూసిలో శ్రీ దూసిరంగారావుగారి అధ్యక్షతను, ఛీమలపల్లలో ధవళ అప్పలనాయుడుగారి అధ్యక్షతను, లంకలంలోను, కంభంతాలూకా యద్దెపాలెం సరస్రక్రిందపల్లె, చిన్నవల్లగాల్వ, పెద్దవల్లగాల్వ, తురిమెళ్ల గ్రామములలో శ్రీ బెల్లంకొండ వెంకటరంగయ్యగారి యాజమాన్యమునను, ఆలమూరులో శ్రీ నరసింహదేవర సుబ్బనారాయణగారి యాజమాన్యమునను వీరుల పాడులో పొట్టిబండ్ల జానకీరామయ్యగారి అధ్యక్షతను, భల్లూఖానుడుపాలెంలో నాసుబోయిన సాంబయ్యగారి అధ్యక్షతను, చెర్కు చెర్ల లో శ్రీ ఆర్. సూర్యనారాయణరావుగారి యాజమాన్యమునను, బురుజులలో శ్రీ వెకంటప్పగారి యాజమాన్యమునను 26 తే స్వాతంత్ర్య దినోత్సవములు జరుపబడెనని యు, ఆనాడు జరిగిన సభలలో సభికులు స్వాతంత్ర్యప్రమాణములను గైకొనిరనియు మా విలేఖరులు వ్రాయుచున్నారు.

న్యూసు పేపరు కంట్రోలు ఉత్తరువు

తక్కువ పేజీలు మమూలుధర కమ్మవచ్చు

ఢిల్లీ, జనవరి 31:—

ప్రభుత్వప్రకటన యిట్లు గలదు:—

1942 న్యూసుపేపరు కంట్రోలు ఆర్డరు పేపరులు వాటి ధరల కనుగుణ్యంగా అత్యధిక పేజీ నియమము విధించుచున్నది. కాపున నియమింపబడిన అధికసంఖ్య పేజీలను మించనంతవరకు ఆపత్రికలో తక్కువపేజీలున్నా అక్షేపణలేదు, "ఎ" తరగతి పత్రిక 0-1-6 లేక 0-1-9 ధరకు నిత్యమొచ్చునపుడు 12 పేజీలకు మించియుండరాదు. కాని, యిష్టముంటే 10, 8, 6, 4 లేక 2 పేజీలు కూడ అచ్చువేసుకోవచ్చును.

ప్రత్యామ్నాయంగా యీ ఉత్తరువు నిర్ణీత పైజులగల పత్రికయొక్క కనీసధర కూడా నిర్ణయించినట్లు ఎంచవచ్చును. కనుక 12 పేజీలుగల ఎ. తరగతి పత్రిక 0-1-6 కు అమ్మవలసినదానిని తక్కువకు అమ్మకపోవచ్చును. అయితే దానిని అంతకన్న ఎక్కువ ధరకు, అనగా 1¾, 2 అణాలకు అమ్మినా అమ్మవచ్చును. (అ. ప్రె.)

సర్ థియేటరు వార్షికోత్సవం

మద్రాసు, ఫిబ్రవరి 1:—

నిన్న సాయంత్రం లేవాంపేటలోని సర్ థియేటరు ప్రథమ వార్షికోత్సవం జరిగింది ప్రొప్రైయిటరు శ్రీ టి. సుందరరావునాయుడుగారు ఆహ్వానము నంగీకరించి వచ్చిన అతిథులందరకును కృతజ్ఞతను దెల్పిరి. ఆదరపున అల్పాహారములుపంగబడెను. థియేటరులో కరగన్ హిందీ చిత్రము ప్రదర్శించగా అతిథులు సందర్శించిరి.

ఆంధ్రఆయుర్వేద వైద్యసమ్మేళనము

ఏలూరులో శ్రీలక్ష్మీపతిగారి అధ్యక్షతను సమావేశము

ఆంధ్ర విద్వద్వైద్య మహాసభ

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జనవరి 30:—

19 వ ఆంధ్రాయుర్వేద వైద్యసమ్మేళనము నేటిదినము ఏలూరులోని శ్రీ రామాచార్యాన్వితపతి గృహభవనమందు డాక్టరు ఆదంట లక్ష్మీపతిగారి అధ్యక్షతన తి వైభవముగా జరిగెను.

సభాప్రారంభమునకు పూర్వము సభాధ్యక్షులు, పురవీధులనుండ ఊరేగింపబడిరి.

మహాసభకు ఆంధ్రజిల్లాలన్ని ప్రాంతముల నుండి ప్రతినిధులు విచ్చేసిరి. సభకువిచ్చేసిన ప్రముఖులలో శ్రీయుతులు మల్లాది రామమూర్తిశాస్త్రి, ముక్కామల వెంకటలాశాస్త్రి, ప్రతివాద భయంకర కృష్ణమాచార్యులు, చక్రకర్తుల నరసింహాచార్యులు, డి. ఎల్. నారాయణపండిట్, బెంగుళూరు, ముదుంబ దొడ్డయాచార్యులు, ముదుంబ స్వరాజ్యలక్ష్మమ్మగార్లు మున్నగువారు గలరు.

ప్రాగ్భావనాంతరము, సమ్మేళనాహ్వాన సంఘాధ్యక్షులైన శ్రీ దివాను బహదూరు మోతే గంగరాజు జమీందారుగారు ప్రతినిధుల నాహ్వానించుచూ తమ యుపన్యాసము జదివిరి. అనంతరము సభాప్రారంభోత్సవము జరుపవలసి శ్రీ వుయ్యూరు రాజావారసస్థతచే రాజాలనందున శ్రీ వుయ్యూరు కుమార రాజావారు సభాప్రారంభోత్సవము జరిపిరి.

వుయ్యూరు కుమారరాజాగారు

శ్రీ వుయ్యూరు కుమారరాజాగారు సభను ప్రారంభించుచు ప్రజలలో 100 కి 90 మందికిపైగా ఆయుర్వేద వైద్యముపై నాధారపడుచుండిరనియు, ఆయుర్వేదవిద్యమ ముఖ్యముగా గ్రామప్రజలకు మహోపకారియనియు, దాని నభివృద్ధిచేయవలెనని యు చెప్పిరి.

తదనంతరము అధ్యక్షులైన శ్రీ అదంట లక్ష్మీపతిగారు తమ అధ్యక్షోపన్యాసము మొసంగిరి. దీనితో వుదయపు కార్యక్రమము ముగిసెను.

ఓషధీ ప్రదర్శనము

వైద్యసమ్మేళనము తరపున ఏర్పాటు చేయబడిన ఓషధీ ప్రదర్శనమును, బెంగుళూరు వాస్తవ్యులైన శ్రీ డి. ఎల్. నారాయణ పండిట్ గారు బహిర్గత మొనర్చిరి. ప్రదర్శనశాలాధ్యక్షులైన శ్రీ కందుకూరి వెంకటభుజంగరావుగారు తమ అధ్యక్షోపన్యాసమొసంగిరి.

సన్మాన సంఘాధ్యక్షుని ప్రసంగం

నేటిదినం ఏలూరులో ప్రారంభమైన 19వ ఆంధ్ర ఆయుర్వేద వైద్యసమ్మేళనము సందర్భమున ఏర్పరుపబడిన ప్రదర్శనపు ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వైద్యాపధాని కవిరాజు కందుకూరి వెంకటసుబ్బారావుగారు ప్రతినిధులకు అధ్యక్షులకు స్వాగతమొసగుచు ఇట్లు చెప్పిరి:—

దేశాధీశులు వన తటాక దేవాలయాది సప్తసంతాన ప్రతిష్ఠల గావించిరను విషయమును తత్సప్త సంతానాంతర్గత కృతిరాజముల చేతనే గ్రహించుచున్నారము.

పూర్వమువలె సర్వతంత్ర స్వతంత్రములగల స్వదేశ ప్రభువులు లేకపోవుటచే శాస్త్రములస్త్రములచే శిథిలములగుటయు గళితెల్ల కళతప్పుటయు దటస్థించినది.

స్వపరోత్సాహములు పూర్తిగా క్షీణింపకుండుటచే గాబోలును వైద్యులలో మాబోంట్లు నిజరసశాలారసాయనశాలాదుల నిర్మింపజాలక బొమ్మరిండ్లతో నానందించుచున్నారు. కొందలు వివిధ చికిత్సా సంప్రదాయ వైద్యసంఘట్టనముల నెదుర్కొనలేక దివ్యౌషధముల నంగడిపెట్టి తృప్తిపడుచున్నారు. కొందలు శస్త్రచికిత్సా సామగ్రులకు గోఅతకడి ప్రధానశస్త్రము హస్తగతమనే నమ్మకొనుచున్నారు.

ఋషులకాలమున జైత్రరథాది వనములలో వైద్యపరిక్షత్తులు జరిగినవి. భారతీయ ప్రభువులకాలమున బుష్పారామములలో వైద్యగోష్ఠులు జరిగినవి. ఈ కాలములో నడియూర వైద్యసమ్మేళనములు జరుగుచున్నవి.

ఆరోగ్య ధర్మములను విధించుకాలము పోయినది. శాసించు కాలమును దాటినది. మిత్రులనికలె బ్రతికూలు కాలము వచ్చినది.

ఆరోగ్య సౌధము నిలువవలెనన్న ఆహార నిద్రావ్యాయామ బ్రహ్మచర్యములు స్తంభములుగా నుండదగును. ఏ యొకటి లేకున్నను సౌధము కూలును జే.

చికిత్సా కామధేనువునకు భిషక్ద్రవ్య పశుదాయము? ఉపస్థాత (పరిచారకుడు) రోగియు బాధ చతుష్టయ ముగా నుండవలెను. ఇందేదిలేకున్నను కంటుపడవలసినదే.

పంజాబు వర్తకులు

సత్యాగ్రహమును ప్రారంభించుట

101 మంది శపథముచేయుట

అమృతసర్, జనవరి 30:—

అమ్మకముల నట్టిమ పలు అసమ్మతి తెలుపుటకు నేడు యిక్కడ సారబట్టల మార్కెట్టులో వర్తకులసభ జరిగింది. ఈ సభకు పెక్కుమందలనుండి వర్తకులువచ్చారు. మేము పన్నులను కెల్లించము. సత్యాగ్రహం చేస్తాము. ఇతరవర్తకులందరుకూడా సత్యాగ్రహము చెయ్యవలెను అని సభలో 101 మంది ప్రధానవర్తకులు శపథంచేసి సత్యాగ్రహమును ప్రారంభించారు. సభ్యులందరు కోలాహలధ్వనులు చేశారు. (అ. ప్రె.)

భారతీయ డాక్టరులు రంగూను వచ్చుట

రంగూను, జనవరి 30:—

రంగూనులో యిప్పుడు బాంబులవల్ల గాయపడినవారికి చికిత్స చేయుటకు కొత్తగా యేర్పరచబడిన వైద్యశాలలలో పనిచేస్తున్న డాక్టరులకు సహాయంచేసే నిమిత్తం ఇండియాలో మదరాసునుంచి డాక్టరు పద్మిగారు మొదలైన డాక్టరులు కొంత మంది యీవారళ రంగూను వచ్చారు.

ప్రత్యక్షమునేప్రమాణముగా నంగీకరించు పరిషరములలో ప్రవర్తించు మన వైద్యసోదరులెల్లరును ప్రత్యక్ష-అనుమానిక-శాబ్దములను చూడింటిలో నేది యెంతవఱకు ప్రామాణమో గ్రహించి, సందిగ్ధ-అల్ప-లేశోక్త్యాదిశాస్త్ర ఘట్టములను దిరుగవేయవలసియున్నది.

కావునసే — సమ్మేళనములు, సమ్మేళనములతోబాటు ప్రదర్శనములును అత్యావశ్యకములై ఆవినాభావ సంబంధము నందినవి.

వైద్యులలో విజ్ఞాన మభివృద్ధినందుటకును, ప్రజలలో జాతీయాభిమానం సర్వాంగశోభితమగుటకును వైద్యసమ్మేళన ప్రదర్శనములు రెండును ప్రాముఖ్యములే.

"ఔషధము కానిదేదియు నవనిలేదు; తన ప్రయోజనమెఱుంగ యుక్తంబయినను; నట్టి నెల్లయెయనుఁడు! హేయ మెయనుఁడు! డ్డిపరక యనుఁడు! కల్పకంబె యనుఁడు!"

(శేషకల్పము)

ప్రతి ద్రవ్యమునకుగల రసగుణ వీర్యవిపాకములను వేళ్లపై లెక్కించినవారే ప్రభావమసంఖ్యాకముగా విడిచివేసిరి. ఈ సమ్మేళనమున గొన్ని ద్రవ్యముల ప్రభావములైనను మనము పూర్తిగా నెరిగినజాలదా? కొన్నియంత్రములు నిర్మాణవిధానములనైనను దెలిసికొనిన జాలదా? కొన్ని ఔషధములు సందిగ్ధభాగములైన గ్రహించిన జాలదా? పెద్దలకొన్నియంతదేశములనైనను మనస్సున కెక్కించుకొనిన జాలదా? అని ఇప్పటి స్థితిలో మా కనిపించుచున్నది.

ఆయుర్వేద శాస్త్రోద్ఘాటిత సర్వ ద్రవ్యములు యంత్రములు, శస్త్రములు, ఉపకరణములు, పదకములు, చిత్రములు భస్మములు సిందూరములు, ఔషధములను మచ్చులుగనో ప్రతి కృతులుగనో, నిజస్వరూపములుగనో, కల- ప్రదర్శనశాల ఒక విద్యాశాలకంగమై యున్నచో ఆయుర్వేద విజ్ఞానమంతయు విద్యార్థి హృదయదగ్పణమున స్థిరచిరితము కాఁగలదు. ఆయుర్వేద ప్రభావ మంతయు మనప్రజల కండ్ల ముందాడుగలదు కావున నట్టి విద్యాశాలను ప్రాంతమున కొకదానిని ఆయా వైద్యమండలులో ప్రభుత్వమో స్థాపించుటకు ప్రయత్నించుట ప్రథమ కర్తవ్యమని విశ్వసించుచున్నాము.

శ్లో॥స్వభావ మీశ్వరం కాలం
యదృచ్ఛాం నియతి తథా
పరిణామంచ మన్యంతే
ప్రకృతిం కృతుకర్మణః॥

మన మతము ధన్వంతరి వైద్యక మతము. ఈ మతమున సర్వ సంప్రదాయములగును సామధూతాకలదు. సామరస్యమును గలదు. ఏ సంప్రదాయమునైనను అర్థము చేసికొని మన మనుభవింపగలము. సర్వమతములకును అవిరోధముగా నడ్గించు కొనుటయే మన వైద్య మతాశయము.

ఆంధ్ర విద్వద్వైద్య మహాసభ

ఏలూరు, జనవరి 30:

19 వ ఆంధ్రాయుర్వేద సమ్మేళన ప్రదర్శనమున యిచట ఏర్పాటు చేయబడిన ఆంధ్ర విద్వద్వైద్య మహాసభ నేటి సాయంకాలము శ్రీ రామానతి గృహమందు, ఆయుర్వేదాచార్య శ్రీ ముదుసు విశ్వేశ్వరశాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడెను. మహాసభను ప్రారంభించుచూ, శ్రీ మల్లాది రామమూర్తిశాస్త్రులుగారు, కాలవశమున క్షీణదశనవభవించుచున్న ఆయుర్వేదము పూర్వోన్నత్యమును పొందవలెననిన, యిట్టి విద్వద్వైద్య సభలు మిగుల అవసరమని సుడువుగా సభకు ప్రారంభించిరి. అనంతర మధ్యక్షులవారు ఆయుర్వేద సిద్ధాంతములకు మూల సిద్ధాంతమైన "త్రిదోషములు" గరించి యుపన్యసించిరి. వారి తరువాత శ్రీ మల్లాది రామమూర్తిశాస్త్రిగారు, శ్రీ మదురు దొడ్డయాచార్యులుగారు, శ్రీ అదంట లక్ష్మీపతిగారును ఉపన్యసించిరి.

తరువాత అధ్యక్షులవారి తుది పలుకులతో సభా కార్యక్రమము నేటికి ముగిసెను.

రైతులకు ఎరువుల సప్లయి

ప్రభుత్వం కలుగజేయుచున్న సౌకర్యములు

బందరులో వ్యవసాయ శాఖ డిప్యూటి డైరెక్టరు ప్రకటన

బందరులో అగ్రికల్చరలు ఇంప్రూవుమెంటు సొసైటి స్థాపన

(స్వకీయవిలేఖరి)

బందరు, జనవరి 30:—

కృష్ణా సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకు వారి యీ జమాన్యమున, నిన్నటి సాయంకాలము బందరులో బ్యాంకి భవనములో అగ్రికల్‌చరల్ ఇంప్రూవుమెంటుసొసైటిస్థాపింపబడెను. దాని ప్రారంభోత్సవము కో-ఆపరేటివ్ సొసైటీల జాయింటు రిజిస్ట్రారుగారైన శ్రీ కే. రంగస్వామి నాయుడుగారిచే జరుపబడెను. ఈ సభకు జిల్లాలోని రైతులును, పరపతి సంఘసభ్యులును హాజరైరి.

ప్రారంభకుని ప్రసంగము

ప్రారంభకులు ఉపన్యసించుచూ, ఈజిల్లాలో సుమారు 30 సంవత్సరముల క్రితమే సహకారోద్యమము ప్రారంభమై సహకార బ్యాంకులను స్థాపించి పనిచేయుచున్నప్పటికి, సహకారోద్యమము యొక్క ముఖ్యఆశయములు అనగా రైతుకు ఋణపిముక్తిచేయుట, వ్యవసాయ సౌకర్యములకు సహాయపడుట తటస్థించలేదనిరి.

ఈ సహకారోద్యమము జయప్రదముగా నడుచుటకును రైతునకు వ్యవసాయమునకు సహాయపడి, ఋణబాధను తగ్గించుటకును సహకారోద్యమ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు అగ్రికల్‌చరల్ ఇంప్రూవుమెంటు సొసైటీలను స్థాపింప నుద్దేశించుచున్నారు. రైతులపండించు ధాన్యమును కో-ఆపరేటివ్ సొసైటీలు కొనుట్టు పెట్టించి ధనమునిచ్చి, ధాన్యపుఖరీదు పెంచినపుడు ఆ ధాన్యము అమ్ముచుటయు, వ్యవసాయమునకు కావలసిన మంచి విత్తులను వీరికి కావలసిన ఎరువును, వ్యవసాయ పరికరములను సప్లయిచేసి వీటికగు ఖర్చును, తాకట్టుధాన్యము విక్రయధనములో రాబట్టుటకును ఏర్పాటులు చేయబడునని.

డిప్యూటి డైరక్టరుగారి ప్రసంగము

ప్రభుత్వపు వ్యవసాయశాఖ డిప్యూటి డైరక్టరుగారైన శ్రీ డి. బుధవిశేషరావు నాయుడుగారు ఉపన్యసించుచు ఇట్లు చెప్పిరి:—

ప్రస్తుతము యుద్ధపరిస్థితులవల్ల మద్రాసు రాజధానిలో బర్మా నుండి దిగుమతియగు బియ్యము 10 లక్షల టన్నులు తగ్గుటచే, ఈ తరుగును భర్తీచేయుటకు మద్రాసు ప్రభుత్వమువారు వ్యవసాయశాఖవారిని ప్రయత్నములుచేయుడని ఉత్తర్వులిచ్చియున్నారు. వ్యవసాయమునకు కావలసిన ఎరువులను విరివిగా తయారుచేసి రైతులకు అందుబాటులోనుంచుటకు కావలసిన ద్రవ్యమును ఇండియా ప్రభుత్వమువారు వ్యవసాయశాఖవారికి నిత్తుమని తెల్పిరి. రైతుల కవ్యవసాయమునకు కావలసినంత నీరుసప్లయి సరిగాలేని కారణమున, కావలసినంత నీటిని సప్లయిచేయించుటకుగాను మద్రాసురాష్ట్రీ ఇరిగేషన్ బోర్డులో వ్యవసాయ శాఖాధికారి ఒకరు సభ్యుడుగా నియమించబడిరి.

ఎరువులు

వ్యవసాయశాఖవారు రైతులకు ఎరువులను విరివిగా సప్లయి చేయ నుద్దేశించియున్నారు. పి. జబ్లియువారు వారికట్టలు, మిట్ట ప్రదేశములందును, పొర బోరులలోను వెంపలి, జీలగ పైరులను వేసి యీపచ్చి ఎరువులను వ్యవసాయశాఖవారి ద్వారా రైతులకు సప్లయిచేయుదురు. ఈ సంవత్సరము నుండి పచ్చి ఎరువులను రయితులే తయారుచేసుకొనుటకుగాను, వరిపైరుకోయకముందే పొలములలో రైతులు చల్లు జనుము, పిల్లిపెసర పెసలకు నీటితడగను లేకుండ ఒకటిరెండు తడులుపులకు నీటిసరఫరా చేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి రయితులు ఈ రెండోపైర్లను కొంతపసువులకు కోసి, ఈతడులుపులకట్ల చిగిర్చి పెరిగిన వాటికోసి, పొలములలో గూర్లుగాకట్టి మట్టికోసి, పొలములను దున్న నప్పుడు వెదచల్లి నీళ్లుపెట్టనలయును. రయితులకు వ్యవసాయములో సలహాలిచ్చుటకు ఈజిల్లాలో ప్రతిఫిర్కాలోను ఒక వ్యవసాయశాఖవారి సెంటరు డిపార్టుమెంటు మేస్త్రీచే నడుపబడిడి పార్టుమెంటు తాలూకా డిమాన్‌స్ట్రేటరు, జిల్లాఅగ్రికల్చరల్ ఆఫీసరుగారి సలహాలన పొందుచుండును ఈపూర్వ అవకాశములను రయితులు పూర్తిగావినియోగించుకోవలెను. ఎరువులు లోగడ యితర దేశములనుండి సప్లయి చేయబడునవి యుద్ధకారణమున దిగుమతి యగుటలేదు. దిగుమతియగు ఎరువులలోని కన్న ఎక్కువసగుణములుగల ఎరువు మనఎరువులన్న వేరుశనగపిండి, ఆముదఖపిండి, వీటికి తోడు ఎముకలపొడిని, వ్యవసాయ శాఖవారు ఎముకలపొడిని తయారుచేయింతురు.

లిబియాయుద్ధం

—(:)—

భారతసైనికుల సాహసం

రెండుదళములు శత్రువ్యూహమును భేదించుకొనిపోవుట

బెంగాజీ చుట్టుప్రక్కల యుద్ధము

కైరో, జనవరి 31:—

శనివారమునాడు బ్రిటిష్ సైనికాధికారులు ఈక్రింది ప్రకటనము గావించిరి:—

బెంగాజీ చుట్టుప్రక్కల జరుగుచున్న యుద్ధపరిస్థితులలో మార్పేమియులేదు. పట్టణము చుట్టును నున్న స్థావరములకై తమ కంటే అధిక సంఖ్యాకులగు శత్రుసైన్యములతో 48 గంటలు ఘోరముగా పోరిన మీదట జనవరి 29 వ తేదీ రాత్రి 7 వ ఇండియను ఇన్ ఫెంట్రీ బ్రిగేడు శత్రువ్యూహమును భేదింప నిశ్చయించెనని వర్తమానము వచ్చినది. అప్పటికి, శత్రువులను స్థానభ్రష్టులనుగా చేయుటకు వాల్వ ఇండియన్ బిడిజను యెంత ప్రయత్నించినను శత్రువు ఉత్తరమున బెంగాజి నుండి టోక్రావెళ్లు రోడ్డుమీదనే, రెజిమావద్ద బెంగాజినుండి ఎల్ అబియార్ వెళ్లు రోడ్డుమీదను స్థిరపడియుండెను. ఈ యుద్ధ ప్రక్రియలవిషయమై పూర్తిగా వివరములు యింకను చేరలేదు. ఐనను, 7 వ ఇండియన్ ఇన్ ఫెంట్రీ బ్రిగేడునందలి రెండు పటాలములు మన ప్రధాన సేనలలో చేరినవి.

మనసు ప్రాంతమున మన మోటారుదళములు రోజంతయు శత్రువుతో యుద్ధము చేయుచునే యుండెను. శత్రు కాపలాసైనికులు మనసేనతో కొంతసేపు యుద్ధముచేసి తిరిగిపోయిరి. మన ఫైటర్లు మనసైనికులను రక్షించుటకు కాపలా కాచెను. ఇంకా కొన్ని ఫైటర్లు శత్రు సప్లయి మార్గములపై జయప్రదమగు దాడులు గావించెను.

కైరో, జనవరి 31:—

7 వ ఇండియన్ ఫెంట్రీబ్రిగేడు నందలి రెండుదళములు బెంగాజీచుట్టుగల శత్రువ్యూహములను భేదించుకొని వచ్చెననువార్త చాల సంతోషము కలిగించుచున్నది. ఈ బ్రిగేడు గతి యేమగునో యని చాల ఆందోళన పడుచుండిరి. బెంగాజీ దక్షిణమున చెనుకనుండి శత్రుపోటు గావించిన మీదట మన సేనలు శత్రువ్యూహమును భేదించుట దుస్సాధ్యమనిఒకానొక సమయమున భయముకూడ కలిగియుండెను.

మనసుప్రాంతమున శత్రువు ముందుకు వచ్చుటకు సంకోచించుచున్నాడు. బెంగాజీ ప్రాంతమున స్థిరత్వ మేర్పడకపోవుటవలన మనసుకుతూర్పున, ఈశాన్యమున ముందుకు వచ్చుటకు శత్రువు సాహసింపజాలకున్నాడు.

బ్రిటిష్ విమానవిజయములు

కైరో, జనవరి 31:—

శుక్రవార మంతయు మనఫైటరువిమానములు సైరినేషియాయందలి మన పురోగామి సేనలను రక్షించుటకు కాపలా కాయుచుండెను. మరికొన్ని విమానములు లిబ్రిరాస్ ఎల్ ఆలీలమధ్యనున్న శత్రుసప్లయిమార్గములపై దాడిగావించి రాస్ ఎల్ ఆలీయందలి సప్లయినావలను నాశము చేసెను. గురువారము నాడు మన బాంబర్లు జెడాబియాలోను జడాబియా పరిసరములలోను శత్రు మోటారు సేనలపై దాడులు గావించెను. బ్రెపోలీ-బారట్ ఎలీ హుషుముల మధ్య మోటారు సైన్యములపైనను, బారకాసులపైనను బాంబులు ప్రయోగించెను.

వేరుశనగ, ఆముదపుపిండికి తోడు ఒకబస్తా ఎముకపొడిని చల్లవలెను. ఈఎరువులు కొనలేని రైతు, తనపొలములలో పిల్లిపెసర,నీలిపేసి తీరువలేకుండ సప్లయికాబడు నీటివల్ల పైచెప్పిన ప్రకారము పచ్చియెరువుల తయారుచేసుకొనుటయే గాక, మాగాణిగట్ల కిరువైపులను సోయాగింజలనునాటి ఆ మొక్కలను పచ్చిఎరువుగా వాడుకొనగల్గును. నీలిపైరును పువ్వుపూయుసమయానికోసి పిల్లిపెసర పైరు లాగుననే సోలములలో కుప్పలుపోయవలెను. పిలున్నయెడల, బొబ్బర, అల్వందలను పైరుపెట్టి పచ్చిఎరువుగా వాడవచ్చును.

వేరుశనగ పంట

ప్రభుత్వమువారు వేరుశనగపైరును విస్తరించి పండించవలదని రైతులకుఉత్తర్వులిచ్చియుండి, వేరుశనగపంటను తగ్గించుటచే రైతులకు చాలినంత వేరుశనగ పిండి ఎటులదొరకునని సభ్యులడుగగా ఈ సంవత్సరమునుండి అట్టి నియామకము వుండదనియు, రైతులు యథావిధిగా వేరుశనగపైరు వేయవచ్చునని జవాబిచ్చిరి.

ఈరోజున స్థాపింపబడిన అగ్రికల్ ఇంప్రూవుమెంటు సొసైటికి షేరు వెల 10 రూపాయలనియు, ఈ సొసైటికి బ్రాంచీలను అవనిగడ్డ మోపిదేవి, పామర్రు, ముదునేపల్లి, తుమ్మలపల్లెరు, కైకలూరు గ్రామములలో ఏర్పాటు చేయబడుననియు, ఈ సొసైటీకి సభ్యులను పరపతి సంఘములను సంబంధకావచ్చునని డిప్యూటీ రిజిస్ట్రారువారు తెలియజేసిరి.

టెండరు నోటీసు

దిగువ పనుల నెరవేర్చుటకు సీల్డు టెండర్లు

టెండర్లు ది 10-2-42 తేదీ లోపుగా కోరబడుచున్నవి:

1. గ్రేట్ నార్తరన్ ట్రంక్‌రోడు మీద 465/1 1/3 మైలు మొదలు 465/3 1/3 మైలు వరకు 4 అంగుళముల మందమున సిమెంటు కాంక్రీటు వేయుటకు. రూ. 7000/-.

ధరావతు మొత్తము రూ. 350/-.

2. కన్యకాపరమేశ్వరీరోడ్డు మీద 500 అడుగుల పొడవున 4 అంగుళముల మందమున సిమెంటు కాంక్రీటు వేయుటకు.

చాళుక్యరాజుల చిత్రసంబంధములు వారియదృశ్యము

(3 వ పేజి తరువాయి)

రుడు వీరనరసింగ యాదవరాజు శశికుల చలుకిక్క బిరుదము నుగ్రహించెను. ఈతనిభార్య చాళుక్య కన్యయగుటయే దీనికి కారణము కావచ్చును. తెలంగు చోళరాజు నల్లసిద్ధిరాణి నూకమాదేవి రాజమల్ల దేవ యాదవరాయల కుమార్తెయని చరిత్రకారులు నుడువుదురు. (601 of 1907) తిక్కరాజు కన్య యాదవతిరుకాలతి దేవకుమార్తె వీరనరసింగకుమార్తె లక్ష్మిదేవి అల్లుతిరుకాలతిదేవునిభార్య. యాదవరాజులు గాంగ కన్యలను గూడ వివాహమాడుచు వచ్చిరి. ఘట్టిదేవ యాదవరాయలరాణి సియగంగదేవ రాజకుమార్తె యాదవకుల మాదేవియై యున్నది. ఈయాదవ రాజులకును పల్లవ రాజులకునుగూడ బంధుత్వములుండెను. ఈ రీతిగ పల్లవ, యాదవ, చోడ, చాళుక్య వంశీకులు దక్షిణమున నన్యోన్యబంధువులై యేకరీతిగ సంచరింపజొచ్చిరి.

వీరందరును పిళ్లయార్, అళ్వార్, నాయనార్, ముదయార్, మొదలియార్, పెట్టియార్, మున్నగు బిరుదములను తమప్రసిద్ధతకై మొదట మొదటవాడుకొనుచుండి, ఆయా చోట్ల తుదకాయా తెగలవారైనట్లు కొన్ని శాసనములనుబట్టి నిర్ణయింప వచ్చున్నది. ఆవివరములను కొన్నిటి నిచట తెల్పెదను తెలుగు పల్లవరాజగు పుల్లగండ సిద్ధరస పిళ్లయార్ పొడుకక్కమూర్ సిద్ధరసకుమారుడని యొక శాసనము వచించుచున్నది. (271 of 1921).

వీరనరసింగ దేవయాదవరాయలు నాయనార్ బిరుదము ధరించినట్లొక శాసనము తెలుపుచున్నది. (T T 17)

శక 1420 సం॥కాలపు కవపత్తి పులియ అళ్వారు కుమారుడు అప్పపిళ్లయని యొక శాసనము (T. T. I. Vol III No 6), మరియొక కుమారుడు మన్నార్పిళ్లయని శక 1434 సం॥నాటియొక శాసనము తెలుపుచున్నవి. వీరు కృష్ణదేవరాయల సమకాలికులు - సేనానాయకులు.

శక 1416 సంవత్సరంలో పల్లవరాయర్ చంద్రప్పిళ్లయార్ అనునతడు తిరుపతిలో నొక శాసనము వ్రాయించెను. (T. T. Vol II. 132) శక 1415 సం॥లో పల్లవ రాయరుకొండార్గోవిందన్ తిరువెంకట ముదయ్యన్ అను పరమేశ్వరమంగళ వాస్తవ్యుడు ముదయ్యన్ బిరుదుతో నొకశాసనము వ్రాయించెను. ఈ ముదయ్యన్ బిరుదుధరించినవారే క్రమముగా ముదలియార్ బిరుదు ధరింప నారంభించినట్లు కన్పడుచున్నది. శక 1441 సం॥ ప్రాంతీయుడు అవిడికాలప్పన్ తిరువెంకటముదయ్యార్ కుమారుడు పెరుమాళ్లమొదలియార్ అని యొక శాసనము తెలుపుచున్నది. (T. T. Vol III. 136) ఈ ముదయ్యారులే కొందరు క్రమముగా శెట్టిబిరుదమునుగూడ ధరింప నారంభించిరి. "పెంగండాయిశెట్టివరపు తిరువెంకటముదయ్యార్ కుమారుడు కాలత్తిశెట్టి" శాసనమొకటి శక 1465 సం॥నాది తిరుపతి వెంకటేశ్వరాలయమున గలదు. ఈతడు పెన్నక్క గోత్రము ధరించెను. దీనినిబట్టి వీరు గోత్రములుగూడ మార్చుకొనుచున్నట్లు గూడ స్పష్టము. అప్పయాశెట్టి యను నతడీవంశీకుడే గాబోలు నిడుంకుమారగోత్రము ధరించెను. (T T. Vol V 33).

ఈ యాదవ పల్లవరాజవంశముల వారందరును పిళ్లయారు బిరుదాంకితులగుటచేత నీ రెండు వంశములేకమైపోయి సర్తింపపీలు గాకుండబోయెను. ఈ పిళ్లయారులలో కొందరు శెట్లుగా వ్యవహరించుచు నందు ప్రసిద్ధుడగు గోపాలశెట్టివంశీకులమని కొందరు చెప్పుకొనజొచ్చిరి.

శక 1457 సం॥ ప్రాంతమున గోపాలశెట్టి వంశజుడును, తిరువక్కరాయి కాపురస్థుడును అంధకక్కలన్ తీర్థకుమారుడునగు ఎల్లప్ప పిళ్ల శాసనమొకటి తిరుపతి దేవాలయమున నున్నది. (T. T. Vol II 67) ఈపిళ్లలు వేలార్ బిరుదముగూడ ధరించుచున్నట్లు శక 1459 సం॥ నాటి శాసనమొకటి తెలుపుచున్నది. గోపాలశెట్టి వంశీకుడును, ద్వారాపతి వేలార్ మల్లె పెరుమాళ్లు కుమారుడు తిరుమలైనాథార్ పిళ్లయని యందు పేర్కొనుచు. (T T vol II 99) పిళ్లలేక పిళ్ల అయిన ఓరుదము చాళుక్యరాజులలోని రాజరాజ నరేంద్రుని కాలమునుండియు వాడుకొన్నట్లు కన్పడును. దీనిని చోళరాజులలోని పరాంతకుని కుమారుడగు అరికులకేసరి 9 వ శతాబ్దమున నున్నకాలములో గూడ నాతని బంధువులలో నుండెను. అరికులకేసరి పిళ్లయారు లేక అళ్వారులతో బంధుత్వము గల్గియుండెననియు, నా పదము లాకాలములో రాజవంశములోని జ్యానియరులు (రాజకుమార్లు) వాడుచుండినట్లును చరిత్రజ్ఞులు నుడువుదురు. (S I I. vol III No. 111 & 112) రాజరాజ నరేంద్రుని భార్య అమ్మంగదేవిని ఒక శాసనములో (పునరూరులోని యెల్దూరులో గలదు) "పిళ్లయార్ అమ్మంగదేవి అళ్వార్" అని వ్రాయబడియున్నది.

ఇంతవరకు చదివినదానినిబట్టి చాళుక్యరాజులు మొదటినుండియు సూర్య చంద్రవంశీయులుగా వ్యవహరించిన హైహయ, దుర్జయ, చోడ, పల్లవ, యాదవ, గాంగ, రాష్ట్రకూటాది రాజవంశీకులతో సంబంధము లూనర్చి క్రమముగా వారిలో నైక్యమైపోయిరనియు, వారూచోట్లగల భావములోని రాచవారి బిరుదములనుబట్టి యా యా దేశములలో క్రమముగా పలుతెగలవారుగా మారిపోయిరనియు గ్రహింపదగియున్నది. రాయలసీమ మున్నగు ప్రాంతీయులు క్షత్రియులమనియు, దక్షిణదేశపు చాళుక్యులు పిళ్లయారులు, మొదలియారులు, శెట్లు మున్నగువారమనియు, మధ్యాంధ్రదేశమున కమ్మవారిలో కలిసిపోయినవారు కమ్మవారమనియు జెప్పుకొనుచున్నట్లును కొందరు క్రమముగా తమ యధికారములను గోల్పడినంతనే, క్షత్రియాచారములను విసర్జించినట్లును, దీనికితోడు రామానుజమతము వీరిలో వ్యాప్తియైనంతనే భక్తిప్రధానులుగా సంచరించుచు క్షత్రియత్వమునకై పెనగులాడక, క్రమముగా శూద్రప్రాయులుగా మారిపోయినట్లు నేడు మనము జూచుచున్న యీ శాఖలవారి స్థితినిబట్టి నిశ్చయింపబడవచ్చును.

యాదవరాజులును, విజయనగరరాజ్యాధిపతులును, కమ్మవారును చాళుక్యనారాయణాది బిరుదములు ధరించుటకు కారణము వారలు చాళుక్యసంబంధు లగుటవల్లనే యని మనము గ్రహింపవచ్చును. ఈ చాళుక్యవంశీకులు ధరించుచుండిన పిళ్లయార్ బిరుదము గూడ దక్షిణదేశమున నిశ్చయము వసించుచుండిన కమ్మవారిలో కొందరు గూడ మధుర ప్రాంతమున ధరించుచున్నట్లు దెలియుచున్నది. యాదవ వంశీకులుగూడ ధరించుచున్నట్లును, పలువులుగూడ ధరించుచున్నట్లును లోగడ నుడివితిమి.

పల్లవరాజులు సూర్యవంశజులని చెప్పుకొనిరని లోగడ నుడువుట యాశ్చర్యకరముగ నుండునుగాని వారిలో కొందరు మొదట భారద్వాజగోత్రకులమనియు, నశ్వత్థామ సంతతివారమనియు 1', 12 శతాబ్దులలో వ్రాసుకొనుచూ, సూర్యవంశీకుల సంబంధములూనర్చిన కొలదిని వారివలెనే సూర్యవంశజులమని వ్రాసికొనిన దృష్టాంతములను కమ్మవారి చరిత్ర మొదటిభాగమున వ్రాసియుంటిని. ఇట్లు చెప్పుకొనినది పల్లవులొక్కరే కాదు. దుర్జయాన్వయులు క్షత్రియులయ్యును, మతదోషములచే చతుర్థాన్వయులుగా వ్యవహరించుచు, తుదకు క్రీ. శ. 1158 సం॥ ప్రాంతమున మొదటి ప్రతాపరుద్రచక్రవర్తి తెలుగు చోడకన్యపద్మావతిని పెండ్లాడిన నాటినుండియు స్పష్టముగా సూర్యవంశీకులమనియు, కరికాలాన్వయులమనియు గూడ చెప్పుకొనుచు వచ్చిరి. ఈ సూర్యచంద్రవంశములు బహుళ వ్యాప్తిగా ననేక క్షత్రియ తెగలలో ననేక దేశములలో గనపడుట కిట్టి సంబంధములే కారణము గావచ్చును. ఏ క్రొత్త తెగరాజు గాని సూర్య లేక చంద్రవంశముతో సంబంధము చేసినయెడల నట్టివారిసంతతి సూర్య లేక చంద్రవంశమనియే చెప్పుకొనుచుండిరనవచ్చును. కేరళ, నేపాలాది దేశ రాజవంశములవరకు సూర్యవంశము వ్యాప్తియగుట కిదియే కారణమైయుండును. ఈ వంశములకు బీజ, క్షేత్రములు రెండును ప్రధానములు గనే ఆయాకాలములలో నెంచబడుటవల్లనే, ఆయావంశీకులమని వారు చెప్పుకొనజొచ్చినట్లు కన్పడును. ఇట్టి సూర్య, చంద్రవంశీకులగు ననేక తెగలవారు కాలప్రభావమున శూద్రప్రాయులైపోవుట విచిత్రముగాదా! వారి పూర్వవంశములు (చాళుక్యాన్వయులు) చెప్పుకొనుటకే వారి కభిమానమై, వానిని కాలానుగుణ్యముగ మార్చుకొని మరిగ్గొనోయిరి. ఆహా! వారి రాజ్యపతనములతో బాటే వారి కులప్రతిష్ఠలును మాసైనవి.

ఎర్రగొండపాలెం ఫిర్కాలో క్షామపరిస్థితులు

మార్కాపురం, జనవరి 29:—

కర్నూలు జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షులు శ్రీ కందుల ఓబులరెడ్డిగారు, మార్కాపురం తాలూకా కాంగ్రెస్‌సంఘ ప్రధాన కార్యదర్శులు శ్రీ యక్కల రామయ్యగారు కంభంపట్టణమున మకాం చేసియున్న స్థానిక రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్‌గారిని నిన్నటిదినమున దర్శించి ప్రస్తుత మీతాలూకా యెఱ్ఱగొండపాలెం ఫిర్కాలోని క్షామ పీడితములను గ్రామములగురించి మాట్లాడిరి. డిప్యూటీకలెక్టరుగారు సావధానముగ విని ఫిబ్రవరి 8వ తేదీన పైగ్రామముల తనిఖీచేసెదననిరి. (స్వ. వి.)

కీ॥ శే॥ మందారవెల్లి అప్పల నరసింహంగారు

పార్వతీపురం, జనవరి 28:—

పార్వతీపురం తాలూకా చినమేరంగి వాస్తవ్యులు జ్యోతిషశాస్త్రమున గొప్ప పాండిత్యము గలవారును అసు శ్రీమదారవెల్లి అప్పల నరసింహ సిద్ధాంతిగారు తమ 68 వ ఏట ఈ నెల 24 వ తేదిన స్వర్గస్థులైరని తెలుపుటకు విచారించుచున్నాము

(ఒ. వి.)

విమానదాడి హెచ్చరికలు

అనుసరింప వలసిన విధము

మదరాసు, జనవరి 31:—

సివిలురక్షణ సందర్భమునందు హెచ్చరిక అనుపదమునకు అర్థము గూర్చి కొంత సందేహము లున్నట్లుపత్రికలలో పడిన లేఖలబట్టి తెలియుచున్నది. విమానదాడిహెచ్చరిక అనగా త్వరలో విమానదాడి జరుగనున్నదని ప్రజలకు బాకాద్వారా తెలియజేయుట బాకా వూదుటకును విమానాలు వచ్చుటకు మధ్యగడువు 20 లేక 25 నిముసాలకు మించియుండదు. ఇంకా తక్కువే వుండవచ్చును. కనుక దాగొనవలసిన ప్రజలు గుహలలోకాని, గోతులలోగాని గంటలకొలది వేచియుండవలసిన అవసరం వుండదు.

డిశంబరు 27 వ తేదీన ప్రభుత్వంవారు గావించిన ప్రకటనలో వ్యవధియుండగా హెచ్చరింపబడుదురు, అనుపదములు గలవు. అవి పైనపేరాలో తెలిపిన విమానదాడి హెచ్చరికలవంటివి కావు. తూర్పు యుద్ధరంగమునందు పరిస్థితులను గమనించి, మద్రాస్ నివాసులు ఖాళీచేయవలసిన అవసరంవుంటుందని ప్రభుత్వంవారికి తోచినపుడు, ముందుగ హెచ్చరింపబడుదురు. ఆ హెచ్చరిక చాలరోజుల, బహుశ వారాలు ముందుగ తెలియజేయబడును. ఆ నిర్ణయం మొత్తం పరిస్థితులను గమనించి చేయబడునుగాని, ఏ ఒక విమానదాడి సూచనగ గాదు. కావున ప్రజలు మదరాసు విడువవలసి వచ్చినచో కొద్దిగంటలుకాక చాల ఎక్కువ వ్యవధియే యుండునని భయపడ నవసరంలేదు.

స్కూళ్లలోనున్న బిడ్డలను విమానదాడి హెచ్చరికకాగానే యిండ్లకు తెచ్చుకొనుట గూర్చి తలిదండ్రులాలోచిస్తున్నారట. అది జరుగనేరదు. హెచ్చరిక కొద్దినిముసాలు ముందుగనే చేయబడును. కనుక అపాయమున బిడ్డలు వీధులలో తిరుగుచుండుట మంచిది కాదు. ప్రతిపాఠశాలలోను రక్షణయేర్పాటులు గలవు. ఉపాధ్యాయులే వారిని భద్రంగా కాపాడెదరు. వారవట ఇండ్లలోవలెనే లేజా అంతకన్న యెక్కువ భద్రముగనే యుందురు. స్కూళ్లువిడచి యిండ్లకుపోబోయినచో, బాంబులు పడేవేళకు రోడ్లపైనే యుండి చాల ప్రమాదం లేక చావుకే గురియగుదురు, అని ప్రభుత్వంవారు ప్రకటించిరి.

శ్రీ వేదం వేంకటరాయశాస్త్రి వారివర్ధంతి ఉత్సవము

నెల్లూరు వర్ధమాన సమాజము యాజమాన్యమున శ్రీ కళాప్రపూర్ణ వేదము వేంకటరాయశాస్త్రిగారి వర్ధంతి మహోత్సవము 8-2-1942 సాయంకాలము పురమందిరమున జరపబడును.

శ్రీ శ్రీ రాజా వెలుగోటి సర్వజ్ఞ కుమార కృష్ణ యాచేంద్ర బహద్దరు చేంకటగిరి రాజాగారు అధ్యక్షత వహించెదరు.

అవుకులో టపాలాసంచి దొంగతనము

అవుకు, జనవరి 29:—

అవుకునుండి బనగానిపల్లెకు టపాలు తీసికొనిపోవు నబీసాహేబు అను పోస్టలు రన్నరు నేటిదినం టపాల సంచి తీసికొని పోవుచుండగా అవుకుకు రెండుమైళ్లదూరంలో పాలేరువంక సమీపమున ఎవరో ఒకరు యితనిని యెదరించి కత్తితో గాయపరచి టపాలు సంచిని ఎత్తుకొనిపోయిరి. ఆ గాయములతో నబీసాహేబుబోరుకు తిరిగి వచ్చి దొంగతనము వివరములను తెలిపెను. ఇతడు వైద్యశాలలో ప్రాణాపాయస్థితిలో నున్నాడు. పోలీసువారు దర్యాప్తుచేసి ఈ సందర్భమున ఈడిగె కోటప్ప అనువానిని అరెస్టు చేసిరి. దొంగలింపబడిన టపాలుసంచికూడ దొరకినది. (ఒ. వి.)

నరసారావుపేటలో ఆంధ్రసభ స్థాపన

నరసారావుపేట, జనవరి 30:—

గుంటూరుజిల్లా ఆంధ్రమహాసభ ప్రధాన కార్యదర్శిగారైన శ్రీ కరికిపాటి నేతుమాధవరావుపంతులుగారి అధ్యక్షతక్రింద యీరోజు ఒక సభజరిగి నరసారావుపట్టణ ఆంధ్రమహాసభాసంఘము స్థాపింపబడి శ్రీ నడింపల్లి వెంకటహనుమంతరావుగారు అధ్యక్షులుగాను తదితర ఆఫీసరు బేరర్లు ఎన్నుకొనబడిరి. తరువాత గుంటూరుజిల్లామహాసభ బాపట్లలో జరుగునప్పుడు ఆసభకు శ్రీయుత వున్నవ లక్ష్మీనారాయణగారు అధ్యక్షులుగా నుండునట్లు ఏకగ్రీవముగా తీర్మానించిరి. (స్వ. వి.)

కడపజిల్లా రైతుసంఘం

జనవరి 30:—నేటిదినంజరిగిన కడపజిల్లా రైతుసంఘ సభలో అధ్యక్షులను శ్రీ కెరంగారెడ్డిగారి రాజీనామా అంగీకరింపబడి వారిస్థానమున మూకా వెంకటసుబ్బయ్యగారు అధ్యక్షులుగ ఎన్నుకొనబడిరి. (ఒ. వి.)

ఎస్. ఎస్. జెయిన్ బోర్డింగ్ స్కూల్

గౌ॥ బులుసు సాంబమూర్తిగారు ప్రారంభోత్సవము నలిపిరి

చెన్నపురి, జనవరి 31:—

మద్రాసు అసెంబ్లీస్పీకరు గౌ॥ బులుసు సాంబమూర్తిగారు నేటి మధ్యాహ్నం 12-15 గంటలకు త్యాగరాయనగరంలో, ఎస్. ఎస్. జెయిన్ బోర్డింగ్ స్కూల్ (భోజన వసతి గృహము) ప్రారంభోత్సవము నలిపిరి. శ్రీ మోహన్‌లాల్జీ చొరాడియాగారు వచ్చినవారికి స్వాగతమొసంగిరి. శ్రీ వి. వి. గిరి, సత్యమూర్తి, మాతురంగ మొదల్యారుగారు వచ్చిరి. కార్యదర్శి శ్రీ తారాచంద్ గలాడాగారు తమనివేదికను సమర్పించిరి.

గౌ॥బులుసు సాంబమూర్తిగారు హిందూస్థానీభాషలో మాట్లాడుచూ భారతీయులు ఇకనైన పాశ్చాత్యభాషాచారవ్యామోహమును విడనాడదగుననియు, భారతదేశమునకిక ముందు హిందూస్థానీయే అంతర్రాష్ట్రీయవ్యవహారములకు రాజభాష యగుననియు, ఆ యా రాష్ట్రము లందలి మాతృభాషలలోనే పరిపాలన విద్యాబోధన జరుగవలదనియు, భారతీయులు దృఢకాయులై తమదేశమును తామే రక్షించుకొనవలెను గాని ఇతరులపై ఆధారపడుట తగదనియు, భీరులుగ కాక ధీరులుగ మెలగవలెననియు దెలిపిరి. సదరు సంస్థ 75 వేల రూపాయలతో నిర్మాణము చేయబడెననియు, జెయినుల ధర్మము అహింసా ధర్మమే పరమ ధర్మమనియు, విద్యాదానము ఉత్తమ దానమనియు అట్టి ఈ సంస్థకు సభలోనున్న ధనాఢ్యులు ధన సహాయము చేయవలెననగ అక్కడనే క్రిందివిధమున విరాళము నివ్వ వాగ్దాన మొనర్చిరి. శ్రీ మోహన్‌లాల్జీ చొరాడియా రూ 1501, శ్రీ ఇంద్రచంద్ జీగలాడో రూ 501, శ్రీ శంభుమల్జీ జేదముదయా రూ 1501, శ్రీ సౌభాగ్యమల్జీ ఉమ్మెదమల్ రూ 101, బాపలాల్ అండుకో (సురాజ్‌మల్ భాయి) రూ 101, శ్రీ తారాచంద్ గలాడా రూ 251, శ్రీ రఘులాల్జీజాడియా రూ 501, శ్రీ గోసికిషన్ జీ గోకుల్దాస్ జీ రూ 251 ఒకమిత్రుడు రూ 1501.

భారతదేశమందలి వివిధ జైన ప్రముఖులు సంస్థలు సందేశము లంపిరి.

శ్రీ ఎం. సత్యనారాయణజీ, డా॥ తిరుమూర్తి, చైతన్యజీ, మనోహర్ జీ (అజ్మీర్) గారలు మాట్లాడిరి. ఫలహారానంతరము సభ ముగిసెను.

శ్రీ జవంతమల్ చొరాడియాగారి పుత్రులిరువురి (కీర్తిశేషులైన), స్మారకచిహ్నముగ భవనము నిర్మింపబడెను. భవనము విశాలముగ రెండంతస్థులై విశాలమగు ఆవరణకలదై యుండెను.

సర్ రాఘవేంద్రరావుగారి ప్రతిభ

(ప్రత్యేకవిలేఖరి)

డిల్లీ, జనవరి 30:—

సర్ ఇ. రాఘవేంద్రరావుగారు, ఆర్థిక శాఖలో ఆడిమనలు సెక్రటరీ చనిపోవుట వలన ఇండియా ప్రభుత్వము అద్భుత ప్రతిభగల ఉద్యోగిని గోల్పోయెను. రైల్వేల ఆర్థిక కమిటిమనరుగ నియమింపబడిన ప్రథమ భారతీయుడు యీతనే. ఆ ఉద్యోగమునందు వారు చాల ప్రశంసార్హముగ పనిచేసి, ఆహోదాలో కేంద్ర శాసనసభయందు కూడ సభ్యులందరి గౌరవము బడసిరి. కాని వీరి స్వతంత్రబుద్ధి అప్పటి ఆర్థిక సభ్యులగు సర్. జేమ్సుగ్రిగుగారికి నచ్చక యీతని ఢిల్లీ నుండి బొంబాయికి అకౌంటెంటు జనరలుగా మార్చుట అందరికి ఆశ్చర్యం కలిగించెను. ఇప్పటి ఆర్థికసభ్యుడు సర్. జెరిమీ రైజుమనుగారు, ఈ అన్యాయం సవరించి యీతని ఇండియాప్రభుత్వం అడిమనలు సెక్రటరీగా నియమించిరి. ఈ ప్రధానోద్యోగానికూడ భారతీయుని స్థిరంగా నియమించుట కిదే మొదలు. దురదృష్టాన యీతను అకస్మాత్తుగ మరణించెను.

ఇపుడు ఇండియా ప్రభుత్వం కార్యదర్శిగ ఒక భారతీయుడే ఎస్. ఎస్. రాయిగారు గలరు. ఎస్. ఎం. పిల్లై, గులాంమహమ్మద్, సర్ జి. బపూరుగార్లు ముగ్గురే భారతీయులు అడిమనలు సెక్రటరీలుగ గలరు. జాయింటు సెక్రటరీ ఒక్క భారతీయుడే గలడు. కార్యదర్శులు, అడిమనలు సహాయ కార్యదర్శులు మొత్తం 25 గురిలో యీ ఐదుగురే భారతీయులు గలరు.

బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసు సంఘసభ

ప్రజారక్షక సంఘము నేర్పరుచుట

కలకత్తా, జనవరి 30:—

5-2-42 తేది కలకత్తా బెంగాలు రాష్ట్రీయ కాంగ్రెసుకార్యసంఘసభ జరుగుచుండి ప్రజల రక్షణవిషయంలో పనిచేయుటకు వీరొక ఉపసంఘమును యేర్పరుస్తారు. (అ. ప్రె)

గిండిగుఱ్ఱపు పందెములు

నిన్నటిపందెముల ఫలితములు

మదరాసు, ఫిబ్రవరి 1:—

నిన్నటిదినం గిండిలో జరిగిన గుఱ్ఱపుపందెముల ఫలితము లీదిగువ ప్రకటింపబడినవి:—

మవుంటుప్లేట్ - 5 ఫర్లాంగులు

ముడికు 9-0 ఫిట్జరాల్డు.
మార్సు 8-0 హెచ్ బ్లాక్.
మిస్టరు 7-4 శంకర్.

కాలము 1 నిమిషము 104 సెకండులు
డివిడెండులు విన్‌రూ 60 ప్లేసులు రూ 18 రూ 14 రూ 26.

కమాలుప్లేట్-డివిజను 2
6 ఫర్లాంగులు

మాహబూబ్ 8-7 పట్టారు
మూర్ఫిల్ అల్‌నూల్కు 8-4 శంకరు
మెయినావ 8-13 ఫజులుఖాను

కాలము 1 నిమిషము 26 సెకండులు
డివిడెండులు విన్‌రూ 40 ప్లేసులు
రూ 18 రూ 22 రూ 24.

కమాలుప్లేట్-డివిజను 1
6 ఫర్లాంగులు

ప్రైడరు 7-13 ఎలియట్
పలేలు 8-7 వెస్టు
బ్రేవుబాయి 7-2 హెచ్‌మకేడ్

కాలము 1నిమిషము 25-1/5 సెకండులు డివిడెంటులు.
విన్ రూ 52 ప్లేసులు రూ 18 రూ 14 రూ 24.

సూరత్‌ప్లేట్ 1¼ మైలు

ఆర్డ్‌అల్ ఇరాకు 9-8 బాబుఖాన్
ప్రిన్సఫర్హాను 8-7 జె. ఒనీలు. పైడాను 9-4 హెచ్. బ్లాక్ కాలము 9 నిమిషములు 27 సెకండులు. డివిడెండులు విన్ రూ 76 ప్లేసులు రూ 20 రూ 16 రూ 42.

సిలోను కప్ 1 మైలు

జింగారి 8-7 జె. ఒనీలు. సన్నిసాం 9-1
హల్లింజులకిలిజ్జి 8-8 కుక్

కాలము 1 నిమిషము 45 సెకండులు.
డివిడెండులు విన్ రూ 38 ప్లేసులు.
రూ 18 రూ 20 రూ 34.

డివ్విడుప్లేట్ 7 ఫర్లాంగులు

లాల 8-0 ఎలియట్ ఫుల్‌మూన్ 8-4 జె. ఒనీలు బానిటామిను 8-7 ఫజులుఖాను.

కాలము 1 నిమిషము 39⅘ సెకండులు.
డివిడెండులు విన్ రూ 74 ప్లేసులు.
రూ 24 రూ 30 రూ 130.

విండ్సరుప్లేట్ 7 ఫర్లాంగులు

స్వేలెను 8-5 హెచ్. బ్లాక్ డిసర్డు
డాను 7-8 మారిసు
మాడాహాలరు 9-4 బాబాఖాను.

కాలము 1 నిమిషము 30 3/5 సెకండులు.
డివిడెండులు విన్ రూ 56 ప్లేసులు రూ 18 రూ 20 రూ 18.

బరోడప్లేట్ 9 ఫర్లాంగులు

లిల్లేక్లర 8-9 యం. ఒనీలు
కిల్‌కాస్ 9-4 హార్డింజు
బాల్టాయి 9-2 బాబాఖాను

కాలము 2 నిమిషము 2/5 సెకండులు.
డివిడెండులు విన్ రూ 26 ప్లేసులు రూ 16 రూ 20.

ట్రిబిలు ఈరెంటు రూ 365
డబులు ఈరెంటు రూ 41
లకి పైవూ రూ 85

మరల ఫిబ్రవరి 4 బుధవారము బాడు సుర్రపు పందెములు జరుగును.

ప్రొఫెసరు కార్వేభారతస్త్రీలవిశ్వవిద్యాలయ రజతోత్సవసభ

శ్రీమతి సరోజనీదేవిగారి అధ్యక్షోపన్యాసము

బొంబాయి, జనవరి 30:—

ప్రొఫెసరు కార్వేగారి హిందూస్త్రీల విశ్వవిద్యాలయ రజతోత్సవము రెండవరోజు సభ ఈ వారం బొంబాయిలో శ్రీమతి సరోజనీదేవిగారి అధ్యక్షతక్రింద జరిగింది యీ విశ్వవిద్యాలయంలో అన్ని విషయాలను దేశభాషలలోనే నేర్పుతున్నారు. యిది మిక్కిలి గొప్పవిషయము. ఈ విశ్వవిద్యాలయము నేర్పరచిన ప్రొఫెసరు కార్వేగారు సంకల్పం పూర్తిగా నెరవేరినదనుటకు నేటి సభలో విద్యార్థులైన యువతులు జరిపిన ప్రదర్శనమే ముఖ్యనిదర్శనము అని సరోజనీదేవిగారు చెప్పారు. యెల్లుండి ఆదివారం నాటి సభకు సర్ ఏ. రాధాకృష్ణన్ గారధ్యక్షత వహిస్తారు. అంతటితో రజతోత్సవ సభలు పూర్తి అవుతాయి. (అ. ప్రె)

కార్పొరేషను సభ్యులు

మదరాసు కార్పొరేషను సభ్యులగ ఆంధ్రవాణిజ్య సంఘంవారిచే సి. ఎం శర్మగారు, మదరాసువర్తకులు ఎన్నుకొనబడిరి

ఆనందకరమైన జీవితమునకు
ఆరోగ్య
ప్రసాదము

బ్లడ్ విటా
వృద్ధులకు, యువకులకు ఆరోగ్యము నిచ్చునది.
రక్తమును శుద్ధపరచి, వృద్ధిచేయుటకు శ్రేష్ఠమయిన టానిక్.
ఇది ఆరోగ్య శాస్త్రరీత్యాను, రసాయనిక శాస్త్రరీత్యాను భారత ప్రభుత్వమియొక్కయు, బెంగాల్ ప్రభుత్వము యొక్కయు లేబరేటరీలలో పరీక్షింపబడినది.

బ్లడ్‌విటా
నేడే దానిని సేవించి రేపు సుఖజీవనమును ప్రారంభించుడు.
పెలలు: 8 కౌన్సుల బుడ్డి రు. 1-8/- 16 కౌన్సుల బుడ్డి రు. 2-12/-
అధ్యక్ష మధుర్‌బాబు: మెడికల్ రీసెర్చి లేబొరేటరీ
పి. 28, సెంట్రల్ అవెన్యూ, కలకత్తా.
కమిస్సులు, మందులవర్తకులందరివద్దను దొరకును.
మద్రాసు రాజధానికి, హైదరాబాదు, మైసూరు, తిరువాన్‌కూరు, కొచ్చిన్, పుదుక్కోట సంస్థానములకు:
సోల్ రిప్రజెంటేటివులు:—కె. రాంసన్ అండ్ కో, (1916) మద్రాసు.
పోస్టుబాక్సు, నెం. 535, - - - మద్రాసు.
యేజంట్లు కావలెను: సోల్ డిస్ట్రిబ్యూటర్లకు వ్రాసుకొనుడు:
ది సౌత్ యిండియా కార్పొరేషన్ (మద్రాసు) లిమిటెడ్.
80, సెంబుదాస్ వీధి, మద్రాసు.

నారీమణికి తన శిరోజములే విశిష్టమైన అలంకారము

కేశములు అందమును పెంపొందించుటయే గాక, దేహము యొక్క సున్నిత ప్రదేశములను కాపాడును. మన శరీరములో కెల్ల సున్నితమైన చోటు శిరమునకు వెనుకభాగము. సూర్యతేజిమి తగలకుండా దానికి రక్షణ కావలయును. దేవుడు ప్రసాదించిన రక్షణీయమగు ఆ సంపదను కత్తిరించుట, కురచసేయుట, అవివేకము గాదా? మీ కేశముల పెంచుడు. వాటిని దట్టముగాను, ప్రకాశవంతముగాను, జేయుడు.

కామినియా నూనె కేశముల కుదుళ్లను బలపరచును. క్రొత్త కేశములను అంకురింపజేసి, ప్రాత కేశములకు మంచి బలమొసంగును. ఒక్క సీసా రు. 1; 3 సీసాలు రు. 2-10-0. వి. పి. ఛార్జీలు వేరు. ½ అణా చీట్లు పంపిన ఉచితముగా శాంపిలు పంపబడును.



కామినియా నూనె (రిజిస్టర్డు)
సోల్ ఏజంట్లు:
THE ANGLO-INDIAN DRUG AND CHEMICAL CO
బొంబాయి 2.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
11, దక్షిణ మాడవీధి, మైలాపూరు. ఫోను: 86257.
తిరువిసాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.

ఉత్కళ కాంగ్రెసు నాయకుల మీద కేసులు

జామీను మీద వదలుటకు మేజిస్ట్రేటు నిరాకరించుట

కటకు, జనవరి 30:—

ఉత్కళ రాష్ట్రీయ కాంగ్రెసు సంఘమునకు ఉత్కళ పార్లమెంటరీ పార్టీకి కార్యదర్శియైన నవకృష్ణచౌదరీ ప్రాణకృష్ణనిధియారీగారు పలుమార్లు రాజద్రోహకరంగా మాట్లాడిరని వీరిద్దరి మీద కేసు చేయబడెను. వీరిని జామీను మీద వదలుటకు మేజిస్ట్రేటు నిరాకరించెను. (అ. ప్రె.)

మైసూరుమహారాజుగారి

విజయవాడకు వెళ్లుట

కాశి, జనవరి 30

మైసూరు మహారాజుగారు సోమవారం కాశీ విశ్వనాథస్వామి దేవాలయమును సందర్శించారు. ఈ వారిసాయంత్రము మిర్జాపూరు వెళ్లి, అచటి రాణి గారి పరలోకద్వారం గారి స్మారకార్థం స్థాపించిన ఆసుపత్రి ప్రారంభోత్సవమునకు హాజరయి, ఆ తరువాత విజయవాడకు వెళ్లుదురు. సర్ విజయరాఘవాచారి గారు వారికి విందు ఏర్పాటు చేసియున్నారు. వారి తిరుగు ప్రయాణము ఫిబ్రవరి 7 వ తేదీ ఉదయం 7 గంటలకు మద్రాసు నుండి బయలుదేరి మైసూరు వెళ్లుదురు. (ఒ. వి)

మోలీనునుండి బ్రిటిషు సేనల ఉపసంహరణములు

ఆంధ్రపత్రిక

సింగపూరు యుద్ధప్రారంభము 1941

కాంగ్రెసు అధికారంలోనికి అహింసవల్లనే రాగలదు

గాంధిమహాత్ముని విశ్వాసము

దౌర్జన్యరాహిత్య సంరంభ మార్గ వివరణ

హరిజన పత్రికలో గాంధిమహాత్ముని వ్యాసము

హామదాబాదు, ఫిబ్రవరి 1:—

"అహింసయే ఆత్మశక్తి. దీనివల్ల తప్ప మరిదేనివల్లను కాంగ్రెసుకు ప్రభుత్వాధికారం రాదని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఎప్పటికైనా కాంగ్రెసుకు ప్రభుత్వాధికారం వచ్చేయెడల అది అహింసవల్లనే వస్తుంది."

అని గాంధిమహాత్ముడు నేడు వెలువడిన హరిజన పత్రికలో అహింసను గురించి యీలాగు వ్రాశాడు.

అహింసయే ఆత్మశక్తి. దీనివల్ల తప్ప మరిదేనివల్లను కాంగ్రెసుకు ప్రభుత్వాధికారం రాదని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఎప్పటికైనా కాంగ్రెసుకు ప్రభుత్వాధికారం వచ్చేయెడల అది అహింసవల్లనే వస్తుంది

"బుడేల్లాలో ఒక గ్రామంలో యీ మధ్య ఒకరోజున సాయంకాలం ఒక బందిపోటు దొంగలు ఒకయింటిలో చొరబడి యింటిలో వున్న వారినందరిని చితకగొట్టి ఆ యింటిలో వున్న ధనము నగలు మొదలైనవన్నీ తీసికొని వెళ్లిపోయారు" అని వల్లభాయిపటేలుగారు నన్ను తానూ నేనూ గ్రామంనుంచి వెళ్లిపోయేటప్పుడు నాతో చెప్పారు దారుణమైన యీ వృత్తాంతమును వినడంవల్ల నా మనసులో అత్యధికమైన క్షోభకలిగింది ఇటువంటి పరిస్థితులలో నేనేమి చెయ్యవలెను? కాంగ్రెసువారేమి చెయ్యవలెను.

1920 వ సంవత్సరము నుంచిన్నీ కాంగ్రెసువారు నిరంతరము అహింసా సిద్ధాంతము ప్రకారమే పనిచేస్తున్నారు. గుజరాతుకు పద్దారు పటేలుగారు నాయకుడుగా వుండడం యీ గాన్ధీంవారి గొప్ప అదృష్టమే. అయినప్పటికి బందిపోటు దొంగల నిర్భయంగా బందిపోట్లకు చేయగలుగుతున్నారు. కాంగ్రెసువారికి ప్రజలందరిమీద నిజమైన పలుకుబడివుంటే యీబాటి జాదిపోట్లు జరుగుతాయా? ఇవి జరుగుతున్నప్పుడు కాంగ్రెసువారికి ప్రజలమీద నిజమైన పలుకుబడి వుందని నమ్మడమెలాగ? ఈ వాళ్లతో ఇండియాలో బ్రిటిషువారి ప్రభుత్వం అంతరించిపోయేయెడల యీవాళనే అహింసానిరతులైన కాంగ్రెసువారి ప్రభుత్వం ప్రారంభమవుతుందని సామాన్య ప్రజలందరు నమ్ముతున్నారు. కాని యిది యీలాగు జరగదు. దీనికంటే నేను గత 20 యేళ్లనుంచిన్నీ పనిచేస్తూనేవున్నాను. కాని నేటివరకూ నాసంకల్పం నెరవేరలేదు. దీనికి ముఖ్యకారణం అహింసమీద కాంగ్రెసువారికి గట్టినమ్మకము లేకపోవడమే కాంగ్రెసువారు 1920 నుంచిన్నీ అహింసాసిద్ధాంతమును అనుసరిస్తూవున్నపనులు నిజమే గాని దానియందలి దృఢతమైన నమ్మకముతో వారు దానిననుసరించడము లేదు. గనక కాంగ్రెసువారి అహింస బలహీనము అహింసయేగాని బలశాలుల అహింసకాదు. బలహీనులు ప్రభుత్వాధికారమును వహించి పరిపాలనమును సరిగా జరపజాలరు. ప్రపంచంలోవున్న అన్నిశక్తులలోను అహింసయే మిక్కిలి ప్రబలమైనశక్తి అనే గట్టినమ్మకము కలవారు మాత్రమే అహింసాసిద్ధాంతము ప్రకారము పాలనమును జరుపగలుగుతారు.

కాంగ్రెసువారి కిటువంటిశక్తి వుండిన యెడల దేశంలో హిందూముస్లిం కొట్లాటలు, పోటులు, దోపిడులు, దొంగతనాలు మన దౌర్జన్యము లేని దేశంలో జరగనే వు ఈ రీతిగా అహింసయందు ధ విశ్వాసము ఏ సు మొదలైన యెవరో యేకొద్దిమంది యులకో మాత్రమే కలుగుతుందిగాని ప్రజలందరికీ యెన్నటికీ కూడా కొందరంటున్నారు. ఇది నిజం ఏసుక్రీస్తూ, బుద్ధుడు కూడా రాజకీయంలో అహింసావిధానమును అనుసరించలేదు. రాజకీయాలు యీ కాలం రీతిగా వారికాలంలో వుండివుండకపోతే కాంగ్రెసువారి అహింసా ఒక నూతనమైనపద్ధతేగాని కాదు. కాంగ్రెసువారు అహింసా పద్ధతిగా తెలుసుకొని దానిపూర్ణ విశ్వాసముతో మనఃపూర్వకంగా దీనిని కాదు. కాంగ్రెసువారు సంపీరకపోవడానికి కిదే ముఖ్య కారణం. ఇది మిక్కిలి సంతాపకరము. అంతిమ సరుపరించిన గోలే సా తత్వజ్ఞానం, దృఢవిశ్వాసం, యీ మాను ముఖ్యంగా పుండవలెను కాంగ్రెసువారికీ మూడు వుండి వుండినట్టయితే యీస్థితి దేశములో కాంగ్రెసుయింకా చాలాఉన్నత స్థితిలోవుండి వుండును. జరిగిపోయినదానిని గురించి యిప్పుడు చింతించడం వివేకం గల వారికి పులితంకాదు. ఇటుపై కాంగ్రెసువారు అహింసను సరిగా అనుసరించవలెనని చెప్పేటందుకు జరిగిపోయిన విషయములనుగురించి నేనిప్పుడు ప్రస్తావనచేశాను.

ఇప్పుడైనా కాంగ్రెసువారు తమ పొరబాటు గుర్తించి దానిని సవరించుకొనుటకు పూనుకున్నట్లయితే కాంగ్రెసువారి ఆటలో తప్పకుండా గెలుస్తారు. ఇప్పుడుకూడా కాంగ్రెసువారలను చేయకపోయినట్లయితే వారి ఆటలో తప్పకుండా ఓడిపోతారు. అధికారమునేకన్య యెల్లప్పుడు బలవంతులనే వరిస్తుంది శరీరబలము, మనోబలము, ఆత్మబలము వీటిలో యేదోవకటివుంటేగాని అధికారము ప్రజలకు లభించదు. ఆత్మబలమునేసూచపడదుమను ఉచ్చరించడానికి కూడా చాలామంది జంకుతూ వుంటారు. దీనికి నాకేయీ కారణం కనపడదు. మనోబలమన్నా ఆత్మబలమన్నా వకటే. ఇవి రెండూ పర్యాయపదములంటివే ఆయుధశక్తివల్ల అధికారమును బడయవలెనని నేను మనము కోరెయడల గత 20 యేళ్లలోను జనసామాన్యము మధ్య మనము చేసినపని అంతా కూడా వ్యర్థమైపోతుంది ఇది వరకు మనము వారికి అహింసను గురించి బోధించిన విషయములు నన్నిటిని మనమే ఖండించవలెను. ఇటుపైన మళ్లీ దౌర్జన్యమును గురించి వారికి బోధించవలెను. ఇందు నిమిత్తము చాలాకాలమును మనమిప్పుడు వ్యయపరచక తప్పదు. ఈరీతిగా కాలమును వినియోగించుట కిప్పుడుకలిగిన విషమ పరిస్థితులలో మన కెంతమాత్రం వీల్లేదు. ప్రస్తుతం యెవరికైనా యేవిధమైన శక్తియైనా వున్నయెడల అధికారమును వశపరుచుకొనుటకు వారు దానిని తప్పకుండా వుపయోగపరుస్తారు. ఆత్మశక్తి అనబడే అహింసవల్ల తప్ప మరిదేనివల్లను కాంగ్రెసుకు ప్రభుత్వాధికారం రాదని నేను నిమ్మక్కర్ణగా చెప్పగలను

అహింసవిషయంలోనైనా కొత్తపని చేయుటకు మనకిప్పుడు వ్యవధిలేదు. పరికరములు కూడా లేవు. ఇప్పటివరకు మనము అహింసను బలహీనుల సాధనముగానే వుపయోగిస్తున్నాము గనుక యిప్పుడు దానినొక్కసారిగా బలవంతుల సాధనముగా మనమేలాగు చేయగలము? అయినప్పటికి ప్రస్తుత స్థితిలో అహింసఒక్కటే మనకు ఉచితమూ సాధ్యమూ కూడా అయివున్నదని నేనన్నుకొన్నాను. దీనివల్ల మనకేవిధమైన అపాయమూ కలుగలేదు. ప్రజలందరు అహింసను పూర్తిగా అనుసరించకపోయినా వారి కక్రోధగతి కలుగదు. గనుక దీనిలో పైఫలం కలిగినా అదికూడా సాఫల్యమే అవుతుంది.

మన మిప్పుడు దౌర్జన్యపద్ధతిని అనుసరించే యెడల మనలో మిక్కిలి హెచ్చుమందిపిరికి పందలే అని లోకానికి బాగా వెల్లడి అవుతుంది మన కిదివర కీపద్ధతి అలవాటులేనందుచేత మనలో ధైర్యశాలులు పెక్కురు తక్కువమంది యుద్ధరంగములలో నిహతులు కాకతప్పదు.

కాంగ్రెసువారు దొంగలు దోపిడిగాండ్రు మొదలైనవారిని అహింసానిరతులనుగా చేయడ మిప్పుడు ముఖ్య కర్తవ్యమైవున్నది. దీనిలో చాలా అసాధ్యం వున్నమాట నిజమే గాని మన మీపనిని చేయకతప్పదు. మనలో చాలామంది వెంటనే యింటికు పూనుకోవలెను. ఈపనిచేయడానికి అంగీకరించే వారి సంఖ్య చాలాతక్కువగానే వుంటుంది. ఈపని చేసేవారికి దొంగలవల్ల చాలాబాధలు కలుగుతూవుంటాయి. వీరిలో కొందరిని దొంగలు హత్యచేయడ కూడా తటస్థిస్తుంది. అయినప్పటికీ దేశమందంతటా శాంతి దక్షులు స్వేచ్ఛగా తప్పరు. లేకపోతే దేశంలో ప్రమాదస్థితి యేర్పడ్డప్పుడు, యిదివరకు కాంగ్రెసువారికి దేశంలోకలిగిన కీర్తి యావత్తూ కూడా తొలగిపోతుంది.

దేశంలో ధనవంతులైన వారి ప్రజే మి కీడువలెను. వీరు తమపాత్రులను రక్షించుకోవలెను. వీరు తమపాత్రులను రక్షించుకొనుటకు కాంగ్రెసువారి సహాయం కావలసిన యెడల వారు కాంగ్రెసువారికి సహాయపడవలెను. ఇట్లు పరస్పరసహాయం వుండినట్టయితే యిప్పుడు దేశములో కాంగ్రెసుయింకా చాలాఉన్నత స్థితిలోవుండి వుండును. జరిగిపోయినదానిని గురించి యిప్పుడు చింతించడం వివేకం గల వారికి పులితంకాదు. ఇటుపై కాంగ్రెసువారు అహింసను సరిగా అనుసరించవలెనని చెప్పేటందుకు జరిగిపోయిన విషయములనుగురించి నేనిప్పుడు ప్రస్తావనచేశాను.

గాంధి: రాజగోపాలాచారి అభిప్రాయ భేదాలున్నా విడిపోరు

విమర్శలకు మహాత్ముని సమాధానం

అహమదాబాదు, ఫిబ్రవరి 1:—

"రాజగోపాలాచారిగారికి మీకును అభిప్రాయభేదా లధికమవుతున్నట్టు కనపడుతోంది. మీరిద్దరు విడిపోతున్నట్టుంది. రాజగోపాలాచారిగారి తిత్వం యెందుకు ఫిరాయించింది?

అని వకరడిగినప్రశ్నకు గాంధిమహాత్ముడు నేటి హరిజనపత్రికలో యీలాగు జవాబు యిచ్చాడు.

"మేమిద్దరము విడిపోతున్నట్టే కనపడుతుంది, కాని మేము విడిపోవడంలేదు. ఇటుపైని మాకిద్దరికి స్పష్టమైన సమాధానమున్నూ అధికమైన సంబంధమున్నూ కలుగుట కయిప్పుడు మేమిద్దరం విడిపోతున్నట్టు కనపడడం పూర్వాంగంవంటిది. రాజగోపాలాచారిగారికి నాయందు సంపూర్ణమైన విశ్వాసం వుందని నిస్సంశయముగా నేను చెప్పగలను. రాజగోపాలాచారిగారి అభిప్రాయములను పజలందరు ఆమోదించే నిమిత్తము ఆచారిగారు వాటిని స్పష్టంగా తెలుపవలెనని నేను ప్రోత్సాహపరచుటవల్లనే ఆచారిగారు తన అభిప్రాయములను వెల్లడిస్తున్నారు. నేను పోత్సాహ పరచరియెడల ఆచారిగారు తన అభిప్రాయములను యెంతమాత్రం వెల్లడిచేసి వుండరు. మేమిద్దరమూ వక్కదేవతనే ఆరాధిస్తున్నాము. మా వ్యాఖ్యానాలు మాత్రం భిన్నంగావుంటాయి. ఆచారిగారి అభిప్రాయాలు శిరోధార్యమైనవి కాకపోయినట్టయితే, అవి సరియైనవికావని ఆచారిగారు తెలుసుకొనిన వెంటనే తన అభిప్రాయాలు సరియైనవి. కావని స్పష్టంగా ఆయనే ప్రకటిస్తాడు. నాఅభిప్రాయాలు సరియైనవి కావని నేను తెలుసుకోగానే నేనుకూడా ఆలాగే చేస్తానన్న సంగతి ఆచారిగారికి తెలుసును. గాన ఆచారిగారి విషయంలో నాకేవిధమైన భయకారణము లేదు. గనక యితరులెవరు కూడా దానినిగురించి భయపడ నవసరం లేదు." (ఆ. ప్రె)

పండిత మాళవీయాసతికి అగ్నిప్రమాదము

అలహాబాదు, ఫిబ్రవరి 1:—

శుక్రవారంసాయంత్రం పండిత మళవీయ సతిచీరకు నిప్పంటుకొని మండి ఒళ్ళంతయు కాలి పుండుపడ్డట్లు తెలియుచున్నది. పండిత మాళవీయ కాశీ నుండి తిరిగి వచ్చిరి. (ఆ. ప్రె.)

క్విస్లింగు ప్రధానియగుట

లండను, జనవరి 31:—

నార్వేలో జర్మనీ కనుకూలంగా కుట్ర చేసిన క్విస్లింగును రేపు ప్రధానమంత్రిని చేశే, నార్వేతో యుద్ధం ముగిసినట్లుగ జర్మనీ ప్రకటించునని స్టాకుహోము విలేఖరి వ్రాశెను.

సింగపూరు నౌకాశ్రయ ప్రాముఖ్యము

అటు ఆస్ట్రేలియాను, యిటు కొలంబోను, కలకత్తాను రక్షిస్తుంది

జపానుకు వక్కలో బల్లెం

సింగపూరు నౌకాశ్రయాన్ని గురించి జాగంథరు 'ఇన్సైడు ఏషియా'లో వ్రాసిన భాగాలను యీ క్రింద ప్రకటిస్తున్నాము.

"ఎప్పుడో ఒకప్పుడు ప్రపంచచరిత్ర సింగపూరులోనే నిర్ధారణచేయబడును. అని వెనుక ఒకసారి ఫీల్డుమార్షలు రాబర్ట్సు ప్రభువు చెప్పాడు. ఆరోజుకొరకు బ్రిటిషువారు సింగపూరును సిద్ధపరుస్తున్నారంటకు కారణాలు లేకపోలేదు. వారిప్పుడు క్రొత్తగా సింగపూరును ప్రధాన కేంద్రస్థానంగా యేర్పరిచారు. ఇది జిబ్రాల్టరుకంటె గొప్పది. దానికంటె యిది చాలా శ్రేష్ఠమైనది. నౌకాదళము, సైనికదళము, యుద్ధతంత్ర ప్రవీణవర్గము, వీటికన్నిటికీ సింగపూరు నిలయమై వుండుటవల్ల యిది అభేద్యమైన కేంద్రస్థానముగా యేర్పడ్డది. దీని కీర్తిగా అత్యధికమైన ప్రాముఖ్యత కలగుటకు మూడు కారణాలున్నాయి. (1) మాల్టావలె సింగపూరుకి చేరువనున్న మరొక దేశంవల్ల అపాయం కలగడాని కవకాశంలేదు. వర్తకనౌకలు జపానుకువెళ్లే సముద్రమార్గం సింగపూరు పరిశీలనకిందనే వున్నది. జపాను సింగపూరుకు 3000 మైళ్ల దూరంలో వుంది. (2) సింగపూరులో రాజకీయ ఆందోళనము లేశమైనా లేదు. సింగపూరులో వాతావరణం ప్రశాంతంగా వుంటుంది.

మలయాలో యేవిధమైన జాతీయోద్యమం కూడాలేదు. ఈజిప్టు, ఇరాకు, ఇండియా మొదలైన బ్రిటిషువారి యితర కేంద్రముల (బేసు)లో రాజకీయాందోళనం చాలా అధికంగావుంది. (3) విమానశాలలకు సింగపూరు ఆదర్శప్రాయమైనస్థలము. ఇక్కడ విమానాలు నిరపాయంగా దిగగలవు. జిబ్రాల్టరులో విమానాలు దిగుటకిటువంటి నిరపాయస్థలములు లేనేలేవు. జిబ్రాల్టరుకు యెదుటనున్న అల్జీర్సులో జర్మనీవారు అతి భారమైన ఫిరంగుల నమరుస్తుండటంవల్ల దాని కుపద్రవముంది. సింగపూరులో అన్నిశక్తులు మిళితము చేయబడినందున చాలాకార్యాలికక్కడ జరుపబడుతున్నాయి. బ్రిటిషు నౌకలకు కావలసిన చమురునిక్కడ నిలువచేస్తున్నారు. ఇక్కడ నౌకానిర్మాణశాలల్లో నౌకలకు మరమత్తులను చేస్తున్నారు. హంకాంగులో మిగిలిన బ్రాంతమునకున్నూ ఆస్ట్రేలియాకున్నూ కొలంబో కలకత్తా నగరాలకున్నూ యిది రక్షకస్థానంగా వుంది. ఇండియామంచిన్నీ యూరపుమంచిన్నీ చీనా మొదలైన దేశాలకు వాణిజ్యనౌకలు సింగపూరుమీదుగానే వెళతాయి. బ్రిటిషు మహాసామ్రాజ్యమనే నుడిదలో సింగపూరుసాయుధమైనకొప్పగ్రాదికొయ్యను వాటుతూవుంది. సింగపూరుకు జపానుకు పక్కలో బల్లముగా కూడావుంది. ప్రపంచంలో యీరాగంలో బ్రిటిషువారింకా పనిచేయ గోరుతున్నారని జపానువారు బాగాతెలుసుకోగల భూమిలో సింగపూరువారికి వార్నింగునిస్తూ వుంటుంది.

సింగపూరు వకద్వీపం. దీనికిపొడుగు 27 మైళ్లు వెడల్పు 14 మైళ్లు. జోహోరు జలమార్గమునుమీదనున్న వక ఆనకట్ట యీద్వీపాన్ని ఆసియాఖండ భూప్రదేశంతో కలుపుతూవుంది. ప్రపంచంలో సింగపూరుకంటె శ్రేష్ఠమైనద్వీపం మరివకటి మాత్రమేవుంది. అది మనహట్టాసుద్వీపం అనబడుచున్నది. మన హట్టాసుద్వీపానికి భూగోళశాస్త్రప్రకారమున్నూ వాణిజ్యాభివృద్ధివల్లనున్నూ సైనిక వ్యూహరచనవల్లను అత్యధికమైనప్రాముఖ్యత కలిగింది. చీనా జపానుదేశాలకు వెళ్లవలసిన స్టీమరులు మలయాలో యేప్రదేశమైన ఉత్తరమునకు వుళ్లవలెనో ఆప్రదేశాలలోనే సింగపూరువుంది. తూర్పునకు వెళ్లేసముద్రమార్గం సింగపూరు ఆధికారానికి లోబడివున్నది

దీనికి వకపక్కను జోహోరు జలమార్గం వుంది. దానిమీద తెల్లని ఆనకట్ట వుంది. ప్రత్యేకకారణాలువుంటేతప్ప బ్రిటిషువారి స్టీమరులనుకూడా యీ ప్రాంతంలోని సముద్రంలోనికి రానీయరు. కమలినరంగుమల కొండలు, వుష్ణదేశపుఅడవి, దీనికి వెనుక పక్కను అతిలోతుగా తవ్వబడిన అగాధములు మొదలైననివున్నాయి. దక్షిణదిక్కున 10 లక్షల టన్నుల నూనెను నిలువచేయుటకు తగిన ఆయిలుటాంకులున్నాయి. ఇవి ప్రేలిన మంటలు వ్యాపించకుండా వుండుటకు ప్రతిటాంకుచుట్టూ ప్రాకారములను కట్టించారు. మూడు వైరులెక్కుకొయ్యలు ముందుభాగంలో వున్నాయి. భూగర్భంలో ఆయుధాగారాలున్నాయి. ఈ ప్రదేశమునంతేమనుకక్కసారిగా పేల్చివేయుటకు కావలసినంత మందుగుండుసామానూ భూగర్భంలో నిలువ ఆయుధాగారాలలో భద్రపరచబడెను. ఈ నౌకాస్థానము మొత్తము విస్తీర్ణము 24 చదరపుమైళ్లు. దీనిలో రెండు పెద్దనౌకానిర్మాణస్థానాలున్నాయి. వీనిలో ఒకటి ఫ్లోటింగు డాకు, రెండవది గ్రేవింగుడాకు. వీటికి రెంటికి మధ్య ఒక అరమైలుదూరం వుంది. సింగపూరుకు యీ రెండు డాకులవల్లనే యింత అధికమైన ప్రాముఖ్యత కలిగింది. నౌకాదళ యుద్ధం జరిగేయెడల మిక్కిలి గొప్ప యుద్ధనౌకలకుకూడా యీ డాకులలో అతి శీఘ్రకాలంలోనే మరమత్తులు చేయబడును. సింగపూరులో డాకులేకపోతే పసిఫికు మహాసముద్రంలో జరిగిన నౌకాయుద్ధంలో నష్టపడిన నౌకలకు మరమత్తుకు వాటిని మాల్టాకు పంపవలసి వస్తుంది. అవిమళ్లీ వచ్చేలోగా నౌకాయుద్ధం పూర్తి అయిపోవచ్చును. సింగపూరులో ఫ్లోటింగుడాకునే మెండుట యేర్పాటుచేశారు. దీనిపొడుగు 900 అడుగులు. వెడల్పు 200 అడుగులు. ప్రపంచంలో వున్న గొప్పడాకులలో యిది మూడవది. దీని అడుగున 60000 మంది వుండడానికి స్థలముంది. ఎంత గొప్ప యుద్ధనౌకనైనా యిదిపైకి లేవనెత్తగలదు. దీనినిఇంగ్లాండులో కట్టించారు. దానిని విడదీసి వాల్పెండాను పైనుంచి 10 వేల మైళ్ళ దూరంలో వున్న సింగపూరుకు తీసుకొని వచ్చారు. ఈలాగు తీసుకొని రావడం మిక్కిలి అద్భుతమైన కార్యమని అందరూ కూడా ప్రశంసించారు. రెండవడాకును ఫిబ్రవరిలో యేర్పరిచారు. దీనిపొడుగు 1000 అడుగులు. దీనిని కట్టుటకు ఆరేళు పట్టింది. దీని నిమిత్తం 10 లక్షల పౌనులను వ్యయపరిచారు. 5 లక్షల ఘన అడుగులు కాంక్రీటును వుపయోగించారు. దీనిలో 680 0,000 గాలనుల నీరువుంటుంది. ఫ్లోటింగుడాకును మరి ఒక స్థలమునకు మార్చడానికి వీలుందిగాని గ్రావెలుడాకును మార్చడానికి వీల్లేదు. ఈ రెండు డాకులకు అనుబంధములుగా నౌకలను మరామత్తు చేయడానికి మెషీను షాపులు, పవరుయంత్రాలు, గిడ్డంగులు, ఒక మిక్కిలి గొప్పక్రేను వున్నాయి సూయజు కాలువకు తూర్పున యింత పెద్దక్రేను లెక్కడాలేదు. నౌకలలో వున్న మిక్కిలి భారమైన ఫిరంగులను దీనితో పైకి లేవనెత్తుతారు. క్రేను తప్పతక్కినవన్నీ రెండు రెండున్నాయి. శత్రువుల విమానాలు వకదానిని పడగొడితే రెండోది పనిచేస్తూ వుంటుంది.

సింగపూరు నౌకదళమునకు చేరినవారు హెచ్చుమందిలేరు. చీనాకమాండులో కూడ నౌకాదళమునకు ప్రధానస్థానము హాంకాంగుగాని సింగపూరు కాదు సింగపూరులో వక యుద్ధనౌక యెల్లప్పుడూవుంటుంది. దాని పేరు మానిటరు టెర్రరు. దీనిలో 15 అంగుళాల ఫిరంగులున్నాయి. వెనుకటి ఐరోపా యుద్ధంలో ఈ యుద్ధనౌక బెల్జియం సముద్రతీరములో పనిచేసింది. సింగపూరు వద్ద సముద్రములోపల కొండలున్నాయి. అందువల్ల ఈ సముద్రంలో జలాంతర్గాములు స్వేచ్ఛగా తిరగడానికి వీలులేదు.

సింగపూరులో మిలిటరీ విమానాలు దిగడానికి మూడుస్థానాలున్నాయి. సివిలు విమానాలు దిగడానికి మరివక స్థానంవుంది. సముద్రానికి మిక్కిలి చేరువగా దీని నమర్చారు. గనక మెట్టవిమానాలు సముద్ర విమానాలు కూడ దీని నుపయోగిస్తూ వుంటాయి. నగరంలోని గొప్ప వ్యాపారస్థలముల వద్దనుంచి 7 నిముషాలలో ఈ విమానస్థానంవద్దకు మోటారుకారులో రావచ్చును. మిలిటరీ విమానాలు దిగడానికి 20 మయిళ్ళ పొడుగుగలస్థలం వుంది. ఇక్కడి సముద్రం విమాననౌకలకు చాలా అనుకూలమైనదని గవర్నరు సర్ షెంటనుధామసుగారు చెప్పారు ఇక్కడ యెల్లప్పుడు 40 విమానాలు వుంటాయి. ఇండియానుంచి అతిశీఘ్రంగా స్టేయికక్కడికి విమానాలు వస్తాయి. నిరుడు జరిగిన విమాన ప్రదర్శనమునకు ఇండియానుంచి చాలా విమానాలు వచ్చాయి.

పారిభాషికంగా సింగపూరును ఒక కోట అనియే చెప్పవచ్చును. ఈప్రాంతంలో 7000 మంది రేయ్యలకు సైనికులు యెల్లప్పుడూవుంటారు. రహస్యమైనకోటలు మిక్కిలి గొప్ప మిట్ట ఫిరంగిదళములు మొదలైనవాటివల్లనే సింగపూరుకు ప్రాముఖ్యత చాలా అధికమయింది. సింగపూరు నిజంగా ఒక్కఆశ్చర్యకరమైన ప్రదేశము. చాంగిలోను చాలా చిన్న చిన్న దీవులలోను రోడ్లమీదను ఫిరంగుల స్థానాలు చాలా వున్నాయి. సముద్రంలో వున్న స్టీమరులు వీటినుండ్ల గురితప్పించుకోలేవు. ఇక్కడ యెల్లప్పుడు ఫిరంగులను వుంచుతారు. చాలామంది ఇంజనీరులు కూడా యిక్కడ వుంటారు. ప్రపంచంలో మిక్కిలి భారమైనట్టిన్నీ వీటిని పరిమాణమైనట్టిన్నీ 18 అంగుళాల ఫిరంగులుకూడా సింగపూరులో వున్నాయి సింగపూరు జిబ్రాల్టరుకంటె కూడా చాలా అభేద్యమైనదని సింగపూరులో వుండే బ్రిటిషువారు చెబుతారు. సింగపూరులో విమానస్థానాలింకా అధికం కావలెనని లండనులోని బ్రిటిషువారి లోకొందరంటున్నారు." సింగపూరులో దేశరక్షణసైన్యము మిక్కిలి తక్కువగావుంది. అని లండనులో అతి వాదపత్రికయైన ఎయిలోపెను అనే మాసపత్రిక యిటీవలనే వ్రాసింది.

సింగపూరుకు 1578 మైళ్లదూరంలో మనిలాయున్నూ 1674 మైళ్లదూరంలో హాంకాంగున్నూ వున్నాయి. జపానులో యోకహామా సింగపూరుకు 3345 మైళ్ళ దూరంలోవుంది. సింగపూరుకు అంతకంటె దగ్గిరగా వున్న ఫార్మోజాలో జపానువారు వక ముఖ్యమైన విమానస్థానమును యేర్పరుస్తున్నారు. జపాను యుద్ధనౌకలు 3000 మైళ్లునడిచి సింగపూరుకు రావలెను.

సింగపూరు నౌకాశ్రయాన్ని గురించి జాగంథరు 'ఇన్సైడు ఏషియా'లో వ్రాసిన భాగాలను యీ క్రింద ప్రకటిస్తున్నాము.

ధాన్యాలు పంటసౌకర్యములు

ప్రభుత్వంవారి ప్రకటన

మదరాసు, జనవరి 31:—

బియ్యము, ఆహారమున కవసరమగు యితర పంటలు ఎక్కువ చేయుటకై వారు యీ 1357 ఫసలీనుండి మూడేండ్లవరకు యీ దిగువ రీతి సౌకర్యము లొసంగిరి.

1. 1351. 1352, 1353 ఫసలీలందు అసెసుమెంటుచేసి యింకనెవ్వరికియివ్వని ప్రభుత్వం వారిభూమియందు గాని, అసెసుమెంటుచేయని ప్రభుత్వజాగాయందు గాని, బాగు చేయబడిన అడవి ప్రాంతములందు గాని అదివరకు 1349, 1350 ఫసలీలందు ధాన్యాలు పండించకుండా యుంటే, యిపుడు పన్నుశేకుండా ఆ ధాన్యాలను వరితో సహా పండించుకోవచ్చును. కాని సాసుబడికి నీరు మాత్రం ప్రస్తుత నిబంధనలప్రకారం ముందు అనుమతి తీసుకోవలసివచ్చోట, అట్టి అనుమతి పొందవలసియుండును.

కావేరి మెటూరు ప్రాజక్టుప్రాంతాలు తిరుచునాపల్లి యందు కావేరిక్రిందనుండు పొలాలకు యీసౌకర్యం వర్తింపదు.

(2) మెరకపైరు ఎట్టి రుసుములేక పెరళ్లలో 25 సెంటులమేరకు మించకుండా 1351 నుండి 1353 ఫసలీవరకు పండించుకోవచ్చు.

(3) పల్లపుసేలయందు మెరకపంటలు పండించుటకు నీరు చాలకుండినచో నీటి వసతి చేకూర్చబడి, సర్వవిధములను ప్రోత్సాహము లొసంగబడును.

గత రాత్రి రంగూనుపై దాడులు

3 గంటలలో 4 సార్లు దాడిచేయుట

రంగూను, ఫిబ్రవరి 1:—

నిన్న 3 సార్లు రంగూనులో విమానదాడి హెచ్చరికలు జరిగినమీదట, మరల రాత్రి సమయమున 2-50 నుండి 6 గంటల వరకు వెస్సెలలో జపానువారు 4 సార్లు దాడులు గావించిరి. నగరముయొక్క ఉత్తరభాగమున బాంబులు పడినట్లు కనబడెను. కాని నచ్చినతరువాత జపాను విమానములు చాలకాలముండలేదు. మనవిమానములను జూచి అవి భయపడిపోయెను. పగలు జరిగిన దాడులలోగూడ విమానదాడి హెచ్చరిక జరిగిన కొద్దికాలమునకే శత్రువిమానములు వెళ్లిపోయిన హెచ్చరిక జరిగెను. శత్రువు మార్మీరు వైపుగా వచ్చెనో లేదో చెప్పలేదు. మార్మీరు నుండి రంగూనుకు విమానములు అరగంటలో రాకలిగియున్నవి. మన విమానము లెదుర్కొనుటనేమోయను భయముచేత జపాను వైమానికులు తెల్లవారుటకుపూర్వమే వెళ్లిపోవుచున్నారు. (ఆ. ప్రె.)

బర్మా రోడ్డు

రోజుకు 30 వేల టన్నులు రవాణాయగుచుండుట

చంకింగు, ఫిబ్రవరి 1:—

బర్మారోడ్డుమీద యిప్పుడు 30 వేల టన్నుల సామగ్రిపైగా రవాణా యగుచున్నట్లు చంకింగులో అధికారరీత్యా తెలియవచ్చెను. ప్రతిరోజు 500 లారీలు ఈ రోడ్డుమీద వెళ్లుచున్నది. చీనాలో రోడ్డు అంతమగుస్థలమగు కన్మింగులో ప్రతిరోజు 500 లారీలనుండి సరుకు దిగుబడుచున్నది. చీనా ప్రభుత్వంవారిలు, చీనాసేనకు సంబంధించిన లారీలు ఈలెక్కలో చేరలేదు.

సోవియటు విజయములు

(౫)

జనవరి 30 తేదీన 20 జర్మను విమానాలనాశం

సోవియటుకు అపరిమితనష్టము కలిగించితిమని జర్మనులు

మాస్కో, ఫిబ్రవరి 1.—

సోవియటు రాత్రి ప్రకటన యిట్లున్నది.—

జనవరి 31 వ తేదీ రాత్రి మనసేనలు శత్రువుతో పట్టుదలతో పోరాడి ముందుకు వెళ్లిరి.

జనవరి 30 తేదీన మనవిమానములు ఆకసమునందు జరిగిన యుద్ధములో 4 శత్రువిమానములను, భూమిమీద 16 విమానములను వెరసి 20విమానములను పడగొట్టెను. మనవిమానములు 5 మాత్రము నష్టమయ్యెను.

కోలినిన్ రంగూనులో రష్యావారి పురోగమనము

మాస్కో, జనవరి 31.—

కోలినిన్‌రంగమున సోవియటుసైనికులు ఒకానొక నదిదాటి (నదిపేరు తెలుపలేదు) సైనికప్రాముఖ్యముకల ఒక పట్టణమువద్దకు చేరిన 'రెడ్‌స్టార్' విలేఖరి తెలుపుచున్నాడు. ఈపట్టణమునకై పోరాటము జరుగుచున్నది

'ఖోమ్' పట్టణము పట్టుకొనుటకు గొరిల్లాల సహాయము

మాస్కో, జనవరి 31:—

లెనిన్‌గ్రాడుకు 200 మైళు దక్షిణముగా జాలోవట్‌నదిపైనున్న ఖోమునుపట్టుకొనుటకు రష్యా చాటుమాటు యుద్ధవీరులు చాలసహాయము చేసిరి. రష్యా సేనలు పట్టణమునమీదికి వెళుచున్నవని తెలిసి, జనవరి 17, 18 తేదీన 8 చాటుమాటు యుద్ధదళములు పట్టణద్వారములకడ నియోజింపబడెను. ఈదళములు హడావిడి చేయకుండ పట్టణము నాక్రమింప ప్రారంభించిరి. జర్మనులనుండి సంగ్రహించిన ఆయుధములతో 400 రష్యా చాటుమాటు యుద్ధభటులుపట్టణవీధులలో 1000 జర్మనులతో 8 గంటలు యుద్ధముచేసిరి. జర్మనులు తమసైనికుల పరాయణము త్రొక్కత్తసేనలను పంపిరిగాని, ఖోము చెలుపల నొక్కగ్రామమువద్ద, 150 చాటుమాటు యుద్ధభటులు వారిని చాలగంటలసేపు అడ్డగించి, ముందుకుపోని వ్వక పోయిరి. యుద్ధము మధ్యాహ్నమువరకు జరిగెను. అంతట చాటుమాటు యుద్ధదళము కిల్లిపోయెను. పట్టణమును రక్షించు జర్మనుల సేనలు చిందరవందర యైపోయెను. ఇంతలో ప్రధాన సోవియటుసేనవచ్చి పట్టణము నాక్రమించుకొనిరి.

లెనిన్‌గ్రాడుకు ఆహారము బాగా సప్లయి యగుచున్నది

మాస్కో, జనవరి 31.—

లెనిన్‌గ్రాడుకు తూర్పు నైరుతిగా సోవియటుసేనలు గావించిన పోట్లవలన లెనిన్‌గ్రాడుకు యిదివరకుంటె యెక్కువ ఆహారము వచ్చుచున్నదని లెనిన్‌గ్రాడ్ మేయరు ఇజ్ వెస్టియా పత్రికలో వ్రాసెను. ధర్మము తమవైపున నున్నదిగదాయను నమ్మకముతో లెనిన్‌గ్రాడువారులు దుర్భరమగు కష్టములనోర్చిరి. లెనిన్‌గ్రాడ్ ప్రజలపాలన్నం లేకుండచేయవలెనని శత్రువు ప్రయత్నించెను కాని పట్టణప్రజలకు వంట చెరుకు, ఆహారము ఫాక్టరీ సప్లయిలు జాగ్రత్తగా సరఫరా చేయుటవలన ప్రజలవాళ్లు గడపగలిగిరి అని ఆ